మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL / 25 / A4284

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
నేషనలిస్ట్ వాయిస్
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 146 | 23 గురువారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక

### ఘనంగా క్రీడా యువజన కార్యక్రమాలు

### క్రీడోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రులు

**హైదరాబాద్,ఏప్రిల్ 22నేషనలిస్ట్ వాయిస్**



ప్రజా పాలన ,ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ఐటీ / పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ శ్రీధర్ బాబు , యువజన సర్వీసులు / క్రీడల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి మే 18 నుండి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా యువజన క్రీడా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా క్రీడల శాఖ రూపొందించిన యువజన క్రీడోత్సవాల పోస్టర్‌ను బుధవారం ఉదయం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రధాన లక్ష్యం ప్రజలకు ప్రభుత్వ సేవలను వారి వద్దకే తీసుకెళ్లడం అని తెలిపారు.ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. మే 1 నుండి 12 వరకు జిల్లా కేంద్రాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు, అలాగే మే 18 నుండి 23 వరకు యువజన కేంద్రిత కార్యక్రమాలను క్రింది విధంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పర్యాటక రంగంలో 'రివర్స్ టూరిజం'

- 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్
- జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జూపల్లి
- ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించిన మంత్రి

**నిర్మల్,ఏప్రిల్ 22నేషనలిస్ట్ వాయిస్**



రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో సరికొత్త ఒరవడికి నాంది పడింది. కేవలం నగరవాసులు ప్రకృతిని చూడటానికి పల్లెలకు వెళ్లడమే కాకుండా, అడవి బిడ్డలు సైతం ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వైభవాన్ని కళ్లారా చూడాలన్న సంకల్పంతో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'రివర్స్ టూరిజం'కు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం గోండు గూడెంలో బుధవారం నిర్వహించిన 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఆదివాసీలకు కొత్త అనుభవాలు ఇవ్వడం, నగర జీవన విధానం పరిచయం చేయడం, ఆత్మవిశ్వాసం పెంచడం, రెండు సంస్కృతుల మధ్య అవగాహన పెంచడం, సాంస్కృతిక మార్పిడి, అంతిమంగా ఆదివాసీల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు వివరించారు. కార్యక్రమాన్ని ప్రారంభించడమే కాకుండా, మంత్రి జూపల్లి స్వయంగా ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

## తమిళనాడులో నేడు ఒకే విడతలో పోలింగ్

- 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు
- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం
- బెంగాల్లో 152 స్థానాలకు తొలి విడల పోలింగ్ ఏర్పాట్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 22నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అలాగే బెంగాల్లో తొలిదశ పోలింగ్ జరుగనుంది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది సరంజామాతో తమకు అప్పగించిన కేంద్రాలకు చేరుకున్నారు. తమిళనాట మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరగనుంది. అధికారిక గణాంకాల ప్రకారం 5.73 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 4,023 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ జరుగుతుండటంతో.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. మొత్తం 1.40 లక్షల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ఇప్పటికే తరలించారు. సమస్యాత్మక, అత్యంత సమాస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు భద్రత కల్పించారు.

## హజ్ యాత్రకు పదివేల మంది సిద్ధం

### సకాలంలో వారిని హజ్‌కు పంపాలి

### అధికారులతో సమీక్షలో మంత్రి అజారుద్దీన్

**హైదరాబాద్,ఏప్రిల్ 22నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ హజ్-2026 ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుండి ప్రయాణించే సుమారు 10,000 మంది యాత్రికులకు ఉత్తమ సౌకర్యాలు కల్పించాలని అన్ని శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. రవాణా, భద్రత, వైద్య సేవలు, విమానాశ్రయ సమన్వయం, యాత్రికుల సంక్షేమ చర్యలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయి. తెలంగాణ సచివాలయంలో హజ్-2026 ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష చేశారు. ఎంబార్కేషన్ పాయింట్ నుండి ఈ సంవత్సరం హజ్ యాత్రకు బయలుదేరనున్న సుమారు 10,000 మంది యాత్రికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు ప్రపంచ స్థాయి ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖలకు ఆదేశించారు.





- ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు
- భూ కేటాయింపులు ప్రముఖ కంపెనీలకు తొలి వెడతలో భూములు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన

06

# దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా

## అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.148 కోట్లు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ

**హైదరాబాద్,ఏప్రిల్ 22నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణలో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.148 కోట్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. బ్రిడ్జిలు ఉన్నా అప్రోచ్ రోడ్లు లేక నిరుపయోగంగా మారాయని కేబినెట్ దృష్టికి వచ్చింది. పెండింగ్‌లో ఉన్న అప్రోచ్ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఇన్‌ఫ్రా అండ్ క్యాపిటల్ వర్క్స్ కేబినెట్ సబ్ కమిటీ బుధవారంసచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశంలో సబ్ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. 1:4 నిష్పత్తిలో ప్రతిపాదనలు పంపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సరైన ప్రతిపాదనలు ఉంటే త్వరితగతిన ఆమోదించాలని మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. జూన్ 8వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మార్గనిర్దేశం చేశారు. ప్రతి వారం పనుల పురోగతిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. టెండర్లు, పనుల నాణ్యతపై కఠిన పర్యవేక్షణ ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

## ప్రభుత్వ కాలేజీలు, హాస్పిటళ్ల అభివృద్ధి

### అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### అధికారులకు మంత్రి దామోదర ఆదేశాలు

**హైదరాబాద్,ఏప్రిల్ 22నేషనలిస్ట్ వాయిస్**



రాష్ట్రంలో ప్రభుత్వ కాలేజీలు, హాస్పిటళ్ల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహా సూచించారు. భారత సంప్రదాయ వైద్య సేవలకు ప్రాచుర్యం కల్పించి, ప్రజలకు ఉపయోగపడేలా ఆయుష్ డిపార్ట్‌మెంట్ పనివిధానం ఉండాలని మంత్రి సూచించారు. ఓపీ, ఐపీ పేషెంట్ల సంఖ్య మరింత పెరగాలన్నారు. అవసరమైన చోట డాక్టర్లు, సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. సిద్ధిపేట, వికారాబాద్, భూపాలపల్లిలోని ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్స్‌లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించి, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.ఆయుష్ మెడిసిన్ సప్లైలో గ్యాప్ ఉండకూడదని, పేషెంట్లకు అవసరమయ్యే అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

## కాళేశ్వరం పై సీబీఐ విచారణకు సిద్ధమా

### నిజాయితీ ఉంటే ముందుకు రండి

### బీఆర్ఎస్ నాయకత్వానికి మంత్రి పొంగులేటి సవాల్



**హైదరాబాద్,ఏప్రిల్ 22నేషనలిస్ట్ వాయిస్**

కాళేశ్వరం ప్రాజెక్ట్ లో ఎలాంటి అవినీతి జరగలేదని పదే పదే చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు నిజంగా నిర్దోషులైతే, వెంటనే స్వయంగా సీబీఐ విచారణకు డిమాండ్ చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. కాళేశ్వరం అంశంపై హైకోర్టు 'క్లీన్ చీట్' ఇచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి తీవ్రంగా విమర్శించారు. నిజంగా ఎలాంటి అవకతవకలు జరగలేదంటే, స్వతంత్ర సంస్థ ద్వారా విచారణకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## గవర్నర్ ను కలిసిన దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి

### సరస్వతీ అంత్య పుష్కరాలకు గవర్నర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,ఏప్రిల్ 22నేషనలిస్ట్ వాయిస్**



దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ ఎన్. హనుమంతరావు లు బుధవారం లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను కలిసి రానున్న సరస్వతీ అంత్య పుష్కరాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోదావరి పుష్కరాలు (జూన్ 26 నుంచి జూలై 7, 2027 వరకు), సరస్వతి అంత్య పుష్కరాలు (మే 21 నుంచి జూన్ 1, 2026 వరకు) నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి గవర్నర్‌కు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పుష్కరాలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్ తెలిపారు. భక్తుల వసతి సదుపాయాలు, క్రౌడ్ మేనేజ్మెంట్ చర్యలు, ముఖ్య ఆలయాలు?వాటి ప్రాధాన్యత, శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై గవర్నర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిశోర్ కూడా సమావేశంలో పాల్గొన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ బుధవారం లోక్ భవన్‌లో గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.

# కర్గే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

## బిజెపిజిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్





**చెన్నూర్ ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తో పాటు రాహుల్ సోనియా గాంధీ లు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారిని టెర్రరిస్టుగా అభివర్ణించిన మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా చెన్నూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలోపట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించి అనంతరం మల్లికార్జున కర్గే దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ వరుసగా మూడుసార్లు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి దేశ ప్రధానిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నరేంద్ర మోడీ గారిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే టెర్రరిస్ట్ గా అభివర్ణించడం సిగ్గుచేటని ఖర్గే గాంధీ కుటుంబం ప్రాపకం కోసం మరికొద్ది రోజులు కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కాపాడుకోవడం కోసం దేశ ప్రజలను సైతం అవమానపరచడానికి సైతం సిద్ధపడ్డారని ఆయన అన్నారు., నరేంద్ర మోడీ గారు ఈ దేశంలో ఆర్టికల్ 370 రద్దు చేశారని.ఈ దేశంలో త్రిపుల్ తలాక్ తొలగించారని ఈ దేశంలో మహిళా బిల్లు అమలు చేయడానికి కృషి చేస్తున్నారని, పాకిస్తాన్ తీవ్రవాద స్థావరాలపై ఎయిర్ స్ట్రైక్ చేసి తగిన బుద్ధి చెప్పి నారని. విజయాలన్నింటినీ చూసి ఓర్చుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ గారిని అవమానించడం అలవాటుగా చేసుకున్నారని దీనికి దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గ అశోక్ పట్టణ అధ్యక్షులు తుమ్మ శ్రీ పాల్ , రాపర్తి వెంకటేశ్వర్, కొండపాక చారి ,గర్రెపల్లి వెంకట నరసయ్య, జాడి తిరుపతి, కేవీఎం శ్రీనివాస్,, రాజశేఖర్ గౌడ్, శివ కృష్ణ, కాగిత వెంకటేష్ మాణిక్రావు శంకర్, అడప శ్రీనివాస్, ముత్యాల శ్రావణి, ఏడ్ల స్వరూప, అమ్మిరి శెట్టి రమేష్, కర్ని వెంకట్, తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# 141వ మే డే వారోత్సవాలు జయప్రదం చేయండి

- కార్మిక వర్గానికి ఏఐటీయూసీ పిలుపు

- టేకుమల్ల సమ్మయ్య - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**


141వ మే డే వారోత్సవాలు కరీంనగర్ జిల్లాలో విజయవంతం చేయాలని టేకుమల్లసమ్మయ్య పిలుపునిచ్చారు. ఏఐటీయుసీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం బద్ద ఎల్లారెడ్డి భవన్ లో జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా మే డే వాల్ పోస్టర్ ను ఏఐటియుసి జిల్లా కార్యాలయం బద్ద ఎల్లారెడ్డి భవన్ లొ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి టేకు మల్ల సమ్మయ్య మాట్లాడుతూ 1886లో పనిగంటలు తగ్గించాలని,పని భద్రత కల్పించాలని బానిసత్వం నుండి విముక్తి చేయాలని జరిగిన విరోచిత పోరాటంలో బ్రిటిష్ పోలీస్ మూకల తుపాకీ తూటాలకు నేలకొరిగిన కార్మికుల రక్తంలో ముంచి ఎత్తిన జెండా ఎర్రజెండాఅని వారిని స్మరించుకోవడానికి మే ఒకటవ తేదీన అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో, కంపెనీలొ,కార్ఖానాల్లో,లేబర్ అడ్డాలలో ఎర్ర జెండాలు ఎగిరేసి వారికి జోహార్లు అర్పించి వారిని స్మరించుకోవడం జరుగుతుందన్నారు. నేడు మతోన్మాద శక్తులు ఆనాటి త్యాగాల తో వచ్చిన హక్కులను కాలరాస్తు సంస్కరణల పేరుతో 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టివేయాలని చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయడానికి కార్మిక వర్గం వీరోచిత పోరాటాలకు సిద్ధం కావాలని టేకుమల్ల సమ్మయ్య పిలుపునిచ్చారు. లిఈ కార్యక్రమంలొ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షులు కాసెట్టి లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య, పిట్టల శ్రీనివాసు, బెజ్జంకి కాళిదాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసు, ఆగయ్య, రాజు,కుమారు ఓదెలు ,మల్లేశం ,బొజ్జ సాయిలు తదితరులు పాల్గొన్నారు




# హైకోర్టు తీర్పును స్వాగతించిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత నామ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 22**

కాళేశ్వరం కమిషన్‌పై తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు స్వాగతించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు చేపట్టవద్దన్న హైకోర్టు వ్యాఖ్యలను ఆయన సమర్థించారు. కమిషన్ విధానంలో నిబంధనలు పాటించలేదన్న అంశాన్ని న్యాయస్థానం స్పష్టంచేయడం కీలక పరిణామమని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి పథకమని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులకు నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని గతంలోనే తాను చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. దేశానికి గర్వకారణంగా, తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిన ఈ ప్రాజెక్టు బీడు భూములకు సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాక ప్రజల దాహార్తిని తీర్చిందని నామ వివరించారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు సాధించి భారత దేశ నీటి పారుదల రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. ఈ ప్రాజెక్టు విశిష్టత గురించి తాను పలుమార్లు 17వ లోక్‌సభలో ప్రస్తావించానని, దీనికి జాతీయ హోదా కల్పించి నిధులు కేటాయించాల్సిన అవసరాన్ని వివరించానని తెలిపారు. కాళేశ్వరం విషయమై నాడు లోక్‌సభలో మాట్లాడిన ప్రతి సారి కూడా పార్టీలకు అతీతంగా మద్దతు తెలిపారని, అటువంటి ప్రాజెక్ట్ విషయంలో రాజకీయం చేయడం సరికాదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ-స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం వల్ల లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, తాగునీరు మరియు పరిశ్రమలకు నీటిని అందిస్తుందన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరగడం కూడా గమనించదగ్గ విషయమని తెలిపారు. రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్ సృష్టికర్త కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు, కుట్రలను ప్రజలు ఏ మాత్రం అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు.



# రైల్వే డిఆర్ఎం వినతి పత్రం





**మందమరి ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఈరోజు మందమరి రైల్వే స్టేషన్ సందర్శించడానికి వచ్చిన రైల్వే డివిజనల్ మేనేజర్ డిఆర్ఎం మందమరి రైల్వేస్టేషన్లో సమస్యల పైన వారికి బీసీ కుల సంఘాల ఐక్యవేదిక బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది

**మందమరి రైల్వే స్టేషన్ ప్రధాన సమస్యలు**

మందమరి రైల్వే గేట్ సమీపంలో అండర్ బ్రిడ్జి గత ఐదు సంవత్సరాల నుంచి కొనసాగుతూనే ఉంది ఇప్పటివరకు బ్రిడ్జి పనులు పూర్తికాలేదు రైల్వే మెయిన్ లైను మూడవ లైను వేసి నందున రైల్వే గేటు మూసి వేయబడినది గేటు మూసి వేయబడినందున నార్లాపూర్ ఊరు రామకృష్ణాపూర్ మందమర్రి ప్రజలకు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి అండర్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి అయ్యేవిధంగా రైల్వే అధికారులతో మాట్లాడి ప్రజలకు అండర్ బ్రిడ్జి రవాణా సౌకర్యం కల్పించగలరని మనవిమందమరి రైల్వే స్టేషన్ లో రామగిరి ప్యాసింజర్ కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ తెలంగాణ మరియు సింగరేణి ప్యాసింజర్ రైళ్లు ప్రయాణికుల సౌకర్యార్థం నిలుపుదల చేయగలరు మందమరి రైల్వేస్టేషన్లో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి మూడో లైన్ వరకే పరిమితం చేశారు దానిని పూర్తిగా నాలుగో లైన్ పై నుండి మందమరి పోయే ప్రయాణికులు సౌకర్యార్థం పూర్తిగా నిర్మించగలరు నూతనంగా నిర్మిస్తున్న మందమర్రి రైల్వేస్టేషన్లో వికలాంగుల వృద్ధుల సౌకర్యార్థం లిఫ్ట్ సౌకర్యం కల్పించగలరు మందమర్రి రైల్వే స్టేషన్ లో టికెట్ బుకింగ్ కౌంటర్ ఇరువైపులా ఏర్పాటు చేయగలరు రైల్వే స్టేషన్ లో త్రాగునీరు మరుగుదొడ్ల నిర్మాణం చేయగలరు పై విషయాలు సామాజిక దృక్పథంతో ఆలోచించి ప్రజల సౌకర్యార్థం పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేయగలరని మనవిఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులుబుర్ర ఆంజనేయులు గౌడ్ బండి శంకర్ గౌడ్పెద్దపెల్లి శశి కుమార్దురిశెట్టి శ్రీనివాస్రామ్ శ్రీనివాస్పెద్దపెల్లి సాహిత్మద్దుల ప్రదీప్కోలిపాక రమేష్అరకటి శ్యాంసుందర్ఆ ఇళ్ల లక్ష్మణ్మాయ తిరుపతి తదితరులు పాల్గొన్నారుసామాజిక ఉద్యమ నమస్కారములతో పెద్దపల్లి సత్యనారాయణవికలాంగుల హక్కుల పోరాట సమితివి హెచ్ పి ఎస్ జాతీయ నాయకులు బీసీ ఎస్సీ ఎస్టీజేఏసీ రాష్ట్ర నాయకులు



# ఇంద్రా రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించిన జూకల్ నాయకులు

కార్తీక్ రెడ్డి మురళీధర్ రెడ్డితో కలిసి నివాళులు అర్పించిన రాళ్ల బండి ప్రసాద్

**శంషాబాద్. ఏప్రిల్ 22. నేషనలిస్ట్ వాయిస్.**

దివంగత నాయకుడు హోంశాఖ మాజీ మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి శంషాబాద్ మండలంలోని పాల్మాకుల గ్రామంలోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఇంద్రారెడ్డి కుమారుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. శంషాబాద్ మాజీ ఎంపీపీ ఏనుగు మురళీధర్ రెడ్డి తో కలిసి స్థానిక యువ నాయకుడు రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పిలిస్తే పలికే నాయకుడుగా ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకున్న ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కార్తీక్ రెడ్డి. మురళీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. నిరంతరం తన నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం తపించిన ఇంద్రారెడ్డి చూపిన రాజకీయ మార్గంలో నడుస్తానని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి జంగారెడ్డి, రాళ్ల బండి ప్రసాద్ గౌడ్. కల్వకోల్ సంజీవ, ఏట్టిగడ్డ మహేందర్ రెడ్డి, సయ్యద్ వాజీద్, చాకలి రాఘవేందర్. సమ్మెట సాయి కుమార్, కట్ట భాస్కర్, కుదురు దర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్స్ పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్,డి ఈ ఓ తో కలిసి బడిబాట సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గల కారణాలు తెలియ చేయ వలసిందిగా ప్రధానోపాధ్యాయులను కోరారు.అంగన్వాడీ కేంద్రాల్లో బడి ఈడు పిల్లల వివరాలు సేకరించి,ప్రైవేట్ బడికి వెళ్ళే విద్యార్థులు,ప్రభుత్వ బడికి వెళ్ళే విద్యార్థులు,డ్రాప్ అవుట్లు తదితర వివరాలు సేకరించి సరైన ప్రణాళిక ప్రకారం నమోదు పెంచాలని కోరారు.ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థుల వివరాలు కూడా సేకరించి,ప్రోత్సహించాలని సూచించారు.ప్రభుత్వం అందించే పథకాలను ఉపయోగించుకునే వారి పిల్లలను ప్రభుత్వ బడికి పంపాలని సర్పంచులను కోరడం జరుగింది,మీరు కూడా ప్రజా ప్రతినిదుల సహకారం తీసుకోవాలని అన్నారు.పోటీ పరీక్షలను ఎదుర్కొని,ఉపాధ్యాయులుగా ఎంపికైన మీరు ప్రతిభ కనబరిచి,తల్లిదండ్రులను మెప్పించి,నమోదు పెంచాలని కోరారు,నమోదు పెరిగితే సంఖ్య ప్రకారం ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం జరుగుతుందని అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలలో చేర్పిస్తే కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయులు వివరించాలన్నారు.బడి ఈడు పిల్లలు కలిగి ఉన్న ఉపాధ్యాయులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలలో చేర్పిస్తే తల్లిదండ్రులకు విశ్వాసం కలిగి,ప్రభుత్వ పాఠశాలలలో చేర్పిస్తారని అన్నారు.గత విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగిన పాఠశాలల వివరాలు తెలియజేసి,వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.20 కన్నా తక్కువ విద్యార్థులు ఉన్న ప్రాథమిక మరియు 50 కన్నా తక్కువ విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలల వారీగా సమీక్ష నిర్వహించి,నమోదు పెంచడానికి పలు సూచనలు చేశారు.ఆంగ్ల మాధ్యమంలో పాఠశాలలు నడుపుతున్నాం కాబట్టి,ఉపాధ్యాయులు ఆంగ్ల భాషలో ప్రావీణ్యం పెంచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి కె. సత్యనారాయణ,మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు,సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించండి

- గతేడాది కొనుగోళ్ల ఆధారంగా ఏర్పాట్లు చేయండి
- కేంద్రాల వద్ద టార్పాలిన్ తప్పనిసరి
- మండలాల్లో అధికారులు సంయుక్త తనిఖీలు చేయండి
- రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి
- కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

యాసంగి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం చిగురుమామిడి మండలం పీచుపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, కొత్తపల్లి మండలం మల్కాపూర్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగరావు, డీఎం రజనీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ఎటువంటి నష్టమూ వాటిల్లకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో తూకం, తేమయంత్రాలు సరిగ్గా పనిచేసేలా చూడాలని, ఎక్కడైనా మరమ్మతులకు గురైతే వెంటనే మరొకటి ఏర్పాటు చేయాలని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వీలైనంత మేర ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోలు చేపట్టాలన్నారు. రైతులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెడికల్ కిట్లు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఏఎన్ఎం సేవలు అందుబాటులో ఉండాలని అన్నారు. గత ఏడాది కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా ధాన్యం కొనుగేళ్ల గణాంకాలను పరిశీలిస్తూ ప్రస్తుత యాసంగి కొనుగోళ్లకు అదేవిధంగా సన్నద్ధం కావాలని సూచించారు.

**ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలి**

మండలాల వారీగా ధాన్యం కొనుగోళ్లను మండల ప్రత్యేక అధికారులు, రెవిన్యూ, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని, కొనుగోళ్ల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సమన్వయంతో





కొనుగోలు పూర్తయిన ధాన్యం త్వరితగతిన మిల్లింగ్ కోసం వెళ్లేలా చూడాలని, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా ధాన్యం కుప్పలు, రికార్డులు పరిశీలించి.. సిబ్బందికి పలు సూచనలు చేశారు. యంత్రంతో ధాన్యంలోని తేమశాతం పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని డీసీఎస్వోను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కారించాలి

- అనుభవం లేని డ్రైవర్ లతో నడిపంచాడంతో బస్సు ప్రమాదం
- ఆర్టీసి కార్మికులకు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతుగా ఉంటుంది
- గుంజపడుగు హరిప్రసాద్
- జిల్లా అధ్యక్షుడు తెలంగాణ జాగృతి, కరీంనగర్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నానని ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తెలంగాణ జాగృతి వారికి అండగా ఉంటుందని.ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేసి, ఉద్యోగులకు ప్రభుత్వ హోదా కల్పించాలని. అదేవిధంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు అన్నారు. ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను నివారించాలాని సమ్మె ద్వారాప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేస్తుందని వారు అన్నారు. ప్రభుత్వం పట్టింపులకు పోయి అనుభవం లేని వారితో బస్సులు నడిపిండంతో కరీంనగర్ లో ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇది ఇలాగే కొనసాగితే అనుభవం లేని డ్రైవర్ లతో బస్సులు నడిపిస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంటుందని అనుభవం డ్రైవర్ లతో బస్సులు నడిపించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్ లను పరిష్కారం చెయ్యాలని తెలంగాణ జాగృతి ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## చలివేంద్రంప్రారంభం

- డి వి ఎన్ చారిటబుల్
ట్రస్ట్ ధనియాకుల ఆధ్వర్యంలో

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 22**

ఖమ్మం 53వడివిజన్లో. ఎన్ ఎస్టీ రోడ్డు ద్వారకా నగర్ రోడ్ నెంబర్ 3 లో డి వి ఎన్ చారిటబుల్ ట్రస్ట్, దనియాకులవెంకటనారాయణ ఆధ్వర్యంలో మానవసేవే మాధవసేవ అనే నేపంతో మండుతున్న ఎండల్లో నిత్యం రద్దీగా ఉండే ఎన్ ఎస్ టి రోడ్ . ద్వారా వెళ్లే పాదాచారులు ప్రయాణికుల దాహం తీర్చాలని ఉద్దేశంతో తొమ్మిదో సంవత్సరం చలివేంద్రం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా బిజెపి నేతలు. గెంటెల విద్యాసాగర్, ఎస్ జి ఎస్ ట్రస్ట్ చైర్మన్ కొన గోవిందరావు,, జిల్లా బిజెపి అధ్యక్షులు,నెల్లూరి కోటేశ్వరరావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గల్లా సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్, వీరభద్ర ప్రసాద్, మంద సరస్వతి, శ్యామ్, లలిత, శ్రీలత, రజినీ రెడ్డి, శేఖర్, భద్రం, శ్రీరామ్, రమేష్, మణికంఠ, నాగరాజు, మాధవ్, కృష్ణ చారి, శ్రీనివాసరెడ్డి, ఉపేంద్ర, ఆచంట కోటి, రామాచారి, వెంకట్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



## డ్రాయింగ్ బుక్స్, స్కెచ్ పెన్నులు , కుక్కర్ ను అందించిన కార్పొరేటర్ మాసం గణేష్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ఐసిడిఎస్ పోషన్ పక్వాడలో భాగంగా కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు కోతి రాంపూర్ సెక్టార్, పోచమ్మ వాడ అంగన్వాడి సెంటర్లో డొనేషన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ మాసం గణేష్ కార్పొరేటర్ హాజరై డొనేషన్ డే ను పురస్కరించుకొని పిల్లలకు డ్రాయింగ్ బుక్స్, స్కెచ్ పెన్నులు , అంగన్వాడి కేంద్రంలో వంటకు అవసరమైన కుక్కరు ను అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్ కోసం ఎంతో అవసరమని , పిల్లలను క్రమంగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల పనితీరు అభినందనీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ ఎస్ అరుణ మాట్లాడుతూ అంగన్వాడీలో పిల్లలు ఆటపాటల ద్వారా విద్య నేర్పిస్తారని, అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేటు కంటే దీటుగా పనిచేస్తున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలన అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో లభిస్తున్న అన్ని రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రోగ్రాంలో అంగన్వాడి టీచర్ సరూప , ఆయా , పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .




## ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులను అభినందించిన సర్పంచ్ షేక్ సిద్దిక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 22**

రఘునాథపాలెం: మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ ప్రభుత్వ పాఠశాల కు మండల స్థాయి ఆంగ్ల బోధన లో ఉత్తమ పాఠశాల గా జిల్లా కాలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయులు శ్యామ్ సుందర్ ని గ్రామ పంచాయితీ కార్యాలయం లో సర్పంచ్ షేక్ సిద్దిక్ గారు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రారంభం అయినా సంవత్సర కాలం లోనే సంఖ్యా పరంగా కానీ, భోదన పరంగా గాని పువ్వాడ నగర్ ప్రభుత్వ పాఠశాల జిల్లా లోనే ముందు ఉంది అని సర్పంచ్ షేక్ సిద్దిక్ అన్నారు. రానున్న విద్యాసంవత్సరం లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించడం లో అందరం సహకరిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు పాల్గొన్నారు.



## సిఎంసి కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన "కాట శ్రీనివాస్ గౌడ్"

అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో ప్రజల ఇబ్బందులను వివరించిన: కాట

**అమీన్పూర్ / నేషనలిస్ట్ వాయిస్ :**

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారిని కలిసి 271-అమీన్‌పూర్ మరియు 270-బీరంగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న ప్రధాన సమస్యలను వివరించారు.కాలనీలలో ముఖ్యంగా స్ట్రీట్ లైట్లు సక్రమంగా లేకపోవడం, డ్రైనేజ్ వ్యవస్థ దెబ్బతినడం, రహదారులు అధ్వానంగా మారడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రధాన సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాల్సిందిగా కోరుతూ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.



## ఉప్పరి దోమడుగులో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం

**గుమ్మడిదల / నేషనలిస్ట్ వాయిస్ :**

సర్వ జీవులకు ప్రాణాధారమైన పవిత్ర గంగానదిని దివి నుంచి భూమికి తీసుకువచ్చిన మహోన్నత తపస్వి శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఉప్పరి దోమడుగులో ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు అభిశెట్టి ఆంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథ మహర్షి చేసిన తపస్సు భారతీయ సంస్కృతికి గొప్ప ఆదర్శమని పేర్కొన్నారు. జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## గుమ్మడిదల - కానుకుంట రహదారి పనులకు రూ. 7.20 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృషితో నిధుల విడుదల
- హర్షం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల / నేషనలిస్ట్ వాయిస్ :**

గుమ్మడిదల మండల పరిధిలోని రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృషితో భారీగా నిధులు మంజూరయ్యాయి. గుమ్మడిదల నుండి కానుకుంట వరకు ఉన్న 8.20 కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ. 7.20 కోట్లను కేటాయించింది. ఈ మేరకు రహదారులు, భవనాల శాఖ జీవో నంబర్ 70ని విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఉన్న శ్రద్ధ వల్లే ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గత కొంతకాలంగా ఈ రహదారిపై ప్రయాణించడానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ముఖ్యమైన ఈ రహదారి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, దీనివల్ల కానుకుంట గ్రామ ప్రజల రవాణా కష్టాలు తీరుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## రానున్న విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య పెంచాలి ఎంఈఓ

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఉపాధ్యాయులతో పాటు గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రుల తోడ్పాటు కూడా అవసరమని మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు అన్నారు. నెమలి గ్రామ ప్రైమరీ మోడల్ పాఠశాల నందు బుధవారం నాడు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణపై విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థుల ప్రగతి, రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచాలని ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రం, సి ఆర్ పి అచ్చారావు, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రతిపక్షాల విమర్శల్లో వాస్తవం లేదు - మంత్రి పొంగులేటి

### ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 22**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో అర్థం లేదని, ఈ ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిందో వారు సమాధానం చెప్పాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో నగరం 1, 59, 60 డివిజన్లకు చెందిన 27 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, గత ప్రభుత్వంలో ప్రారంభించిన మంచి పథకాలను కొనసాగిస్తూనే.. కొత్తగా ఆరు గ్యారంటీల హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ ఫలాలను నేరుగా పేదల గడప వద్దకే చేరుస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.2 లక్షల రుణమాఫీ వంటి కీలక నిర్ణయాలతో ప్రజలకు అండగా.ఉంటున్నామన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను మోసం చేసిందని, తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందిస్తోందని చెప్పారు.ఇళ్ల నిర్మాణ విషయంలో గత ప్రభుత్వం పేదలకు కేవలం అబద్ధపు హామీలే ఇచ్చిందని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం తొలి దశలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తామని వెల్లడించారు. రాజకీయాలు, పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం విద్య, ఆరోగ్య రంగాలకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే అంతర్జాతీయ ప్రమాణాలతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మిస్తున్నామని మంత్రి వివరించారు. విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. ఇటీవల ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు తగిన సమాధానం చెప్పారని, ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ , ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ జయచందర్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మైనారిటీ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఏప్రిల్ 22**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలు సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోనిమైనారిటీ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.బుధవారం నల్గొండ పట్టణం రాంనగర్‌లోని పాత మోనా కాలేజీ ప్రాంగణంలో ఉన్న మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా సందర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లాలో సంక్షేమ వారోత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతుండగా,జిల్లా కలెక్టర్ పాఠశాలలో జరుగుతున్న రోజువారీ కార్యక్రమాలు,విద్యార్థినులకు అందుతున్న వసతులను స్వయంగా పరిశీలించారు.పాఠశాల భవనం అంతటా పరిశీలించిన కలెక్టర్,కొన్ని చిన్నపాటి మరమ్మతుల అవసరాన్ని గుర్తించి,వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.డైనింగ్ హాల్,స్టోర్ రూమ్, వంటగది లో కూరగాయలను పరిశీలించారు.కిచెన్ చెత్త, చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు . వేసవి సెలవుల సందర్భంగారెసిడెన్షియల్ పాఠశాల మూసే సమయంలో కాలం చెల్లిన వంట సరుకులు తీసేయాలన్నారు. పాఠశాలల పునఃప్రారంభం లోపు మైనర్,మేజర్ రిపేర్ల ను చేయించుకోవాలని చెప్పారు .అనంతరంవిద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. సివిల్ సర్వీసెస్ సాధించాలనే ఆశయంతో ఉన్న విద్యార్థినులను ప్రోత్సహిస్తూ, వారికి అవసరమైన స్టడీ మెటీరియల్, పుస్తకాలను జిల్లా యంత్రాంగం తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థినులు తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని,ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ చెప్పారు.సంక్షేమ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన,క్విజ్, చిత్రలేఖనం,వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి,మైనారిటీ రెసిడెన్షియల్ ఆర్‌సిఓ శ్రీకాంత్,పాఠశాల ప్రిన్సిపాల్ షాహీన్ షేక్, ఉపాధ్యాయులు,విద్యార్థినులు పాల్గొన్నారు.




# 8వేల కోట్ల ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థికి రెండు కోట్లు నష్టపరిహారం చెల్లించాలని విద్యార్థుల ర్యాలీ

### విద్యార్థుల ఫీజు బకాయిలు ఇవ్వకుంటే రేవంత్ హటావో తెలంగాణకు బచావో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### పల్లగొర్ల మోదీరాందేవ్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 22**

విద్యానగర్ విద్యార్థులకు రావలసిన 8 వేల కోట్ల ఫీజుల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వందలాది మంది విద్యార్థులు నేడు విద్యానగర్ లో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,తెలంగాణా బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీంరాజ్ నాయకత్వంలో భారీ ర్యాలీ జరిపారు.వారు మాట్లాడుతూ,విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ముఖ్యమంత్రి లక్షల కోట్ల కుంభకోణాలు చేస్తున్నారని విమర్శించారు. పేద విద్యార్థులు స్కాలర్ షిప్పులు,ఫీజులు బకాయిలు రాక ఆత్మహత్యలు చేసుకుంటే ముఖ్యమంత్రి అతని సోదరులు మంత్రులు వేల కోట్ల రూపాయల అవినీతి కుంభకోణాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని విమర్శించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీలు చదువుకుంటుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓర్వలేకపోతున్నారు.ఇంత దారుణంగా దిగజారిన ముఖ్యమంత్రి గతంలో ఎప్పుడూ లేదన్నారు.ఫీజులు బకాయిలు ఇవ్వకపోతే "రేవంత్ హటావో- తెలంగాణకు బచావో" ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి పాలనలో విద్యార్థులపై పగబట్టి విద్యార్థులకు ఫీజు బకాయిలు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతుంటే ఉరవ లేక



పోతున్నారు. నిరుపేద విద్యార్థులు చదువుకోడానికి స్కాలర్షిప్ అనే గొప్ప పథకాన్ని టైగర్ ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పెట్టిస్తే ఈ ప్రభుత్వం స్కీమును ఎత్తేయలని కుట్రలు చేస్తున్నారు.డైరెక్ట్ గా ఎత్తివేస్తే చెడ్డపేరు వస్తుందని, ధైర్యంగా పరోక్షంగా కోర్టు ద్వారా విద్యార్థుల వద్ద వసూలు చేయాలని తీర్పు తెస్తున్నారు.కోర్టు తీర్పును అడ్డంపెట్టి ఫీజుల స్కీమును ఎత్తు వేయాలనే కుట్రలో భాగమై. బీసీ/ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు చదువుకుంటే ఈ అగ్రకుల పాలకులు ఓర్వలేకపోతున్నారు. గత 30 నెలల కాంగ్రెస్ పాలనలో ఇప్పటివరకు 8 మంది విద్యార్థులు ఈ సమస్యపై ఆత్మహత్యకు పాల్పడడం గత 30 నెలలకాలంలో 88 సార్లు విద్యార్థులు ఉద్యమాలు చేశారు.కాలేజ్ యాజమాన్యాలు 12 రోజులు రెండుసార్లు బంద్ జరిపారు. అయిన ప్రభుత్వం దిగి రాలేదు.పైగా స్కీమును ఎత్తివేసే కుట్రలు చేస్తుందని విరుచుకుపడ్డారు.ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించిని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన విధంగా విద్యార్థులు రావాల్సిన మొత్తం ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి,విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు ఇవ్వాలి, నిరుద్యోగ భృతి 4000 ఇవ్వాలి,యువతలకు స్కూటీలు ఇవ్వాలి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాల లేనియెడల బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు రాస్తారోకోలు రాష్ట్రన్ని అట్టుడికి ఇస్తామని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయించిన పెద్ద తూప్రా తండా సర్పంచ్ బిక్యా నాయక్

లబ్ధిదారులను అభినందించిన బిక్యా నాయక్. పెద్ద తూప్రా తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ను స్థానిక సర్పంచ్ ముడవత్ బిక్క నాయక్ బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా తండా గ్రామానికి చెందిన శ్రీవల్లి - ముడవత్ బాబు దంపతులకు మంజూరి అయిన ఇందిరమ్మ ఇల్లును ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు తమ సొంత డబ్బులను కలుపుకొని సుందరంగా బొమ్మరిల్లుల నిర్మించుకున్నారని బిక్యా నాయక్ అభినందించారు. ఇల్లు లేని పేద ప్రజలు ఉండరాదని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందజేస్తున్నదని దీనిని ఉపయోగించుకొని నిరుపేదలందరూ సొంత ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు . ందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ సొంత డబ్బులను కొంచెం కలుపుకొని ఇళ్లను అందంగా నిర్మించుకుంటే వారికి భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చుడం కోసం ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేతావత్ గోవిందు నాయక్ . కేతావత్ సాలి . వద్యా రాము. మౌనిక భాస్కర్. ముడవత్ రవి. కేతావత్ రమేష్. వి శైలజ. ముడవత్ బుజ్జి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి

### కార్తీక్ రెడ్డి తో కలిసి నివాళ్లు అర్పించిన జొన్నాడ రాఘవేందర్

**శంషాబాద్. ఏప్రిల్ 22. నేషనలిస్ట్ వాయిస్.**

దివంగత నేత పట్లోళ్ల ఇంద్రారెడ్డి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని పాలమాకుల రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ పార్టీ సీనియర్ నాయకుడు జొన్నాడ రాఘవేధర్ అన్నారు , ఇంద్రారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా పాలమాకుల గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తుది శ్వాస వదిలిన చోట ఏర్పాటు చేసిన విగ్రహానికి ఇంద్రారెడ్డి కుమారుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి నివాళులు బుధవారం అర్పించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ ఇంద్రారెడ్డి బ్రతికి ఉంటే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యేవారని ఈ ప్రాంతాన్ని శరవేగంగా అభివృద్ధి చేసేవారని అన్నారు. ఆయన లేని లోటు తీర్చారాన్నిదని ఆయన ఎంతో మంది యువకులను నాయకులుగా తీర్చిదిద్దారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముచ్చింతల గ్రామ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ భానూరి శివశంకర్, కార్యదర్శి బీర్ల క్రాంతి కుమార్, భానూరి రాజ్ కుమార్,కోశాధికారి చాకలి వెంకటేష్, వార్డ్ మెంబెర్ కావాలి పట్టాభి, యూత్ అధ్యక్షులు కత్తుల వినోద్, యాసారం శ్రీకాంత్, అల్లం రవి, అనిమోని యాదయ్య, ఏస్.రాకేష్, కే .విశాల్, జె . సుందర్ రాజ్. కే . పృథ్వి రాజ్ , కే . ప్రదీప్. జె . అఖిల్, జె .అవినాష్, తదితరులు ఇంద్రారెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు.



# మాలల జనాభా పై కుట్రలు

### - మాల జన సమితి పినపాక అధ్యక్షులు చెట్టి సురేష్

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 22,, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా -అశ్వాపురం రాష్ట్రంలో మాలల జనాభాను కావాలనే తక్కువగా చూపిస్తూ వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతియటానికి కుట్రలు జరుగుతున్నాయని మాల జన సమితి జేఏసీ పినపాక నియోజకవర్గం అధ్యక్షులు చెట్టి సురేష్ ఆరోపించారు... అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే (ఎ) వర్గీకరణ ద్వారా మాలల కు విద్య, ఉపాధి అవకాశాలలో తీవ్ర అన్యాయం జరిగిందని తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన కుల గనన సర్వే లో కూడా మాలల పట్ల వివక్షత స్పష్టంగా కనిపిస్తుందని వారు విమర్శించారు...2011 జనాభా లెక్కల్లో 17 లక్షలు పైగా ఉన్న మాలల సంఖ్య తాజా సర్వేలో 14 లక్షలకు పడిపోవటం వెనక ప్రభుత్వ ఉదేశ్యపూర్వక వైఖరి ఉంది అని అనుమానం వ్యక్తం చేసారు.. మాలల ఉప కులాలను విడదీసి లేక్కించడం ద్వారా అసలు జనాభాని తగ్గించి చూపించే ప్రయత్నం చేసారు నేతకానీ,మాలసాలెల, మాల బైండ్ల వంటి కులాలను వేరు చేసి ఇతర గ్రూపులో చేర్చడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందని వారు వ్యాకణించారు.. ఈ సర్వే శాస్త్రియంగా జరగలేదని వెంటనే రి సర్వే చెపట్టాలని వారు డిమాండ్ చేసారు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో కొంతమంది మాలలు అభివృద్ధి సాధిస్తే అగ్రవర్ణాలు సహిచలేక పోతున్నారని ఇంకా మెజార్టీ మాలలు వెనకబడి అంటరానితనాన్ని ఎదురుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మాలలకు చెందిన ఎమ్మెల్యేలు ఎంపీ లు మంత్రులు ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పందించకపోవడం చాలా బాధాకరమణి మాలల సమాజానికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించలేని వారు తమ పదవులకు రాజీనామా చేయాలని కోరారు..మాల విద్యార్థులు మేధావులు ఉద్యోగులు మేల్కొనాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాలజన సమితి అశ్వాపురం అధ్యక్షులు చెట్టి మనోజ్ కుమార్, మాల మహానాడు జిల్లా సహాయ కార్యదర్శి మేకల భాస్కర్,జూపల్లి ధ్రువకుమార్, చెట్టి మల్లేష్, రావుల అజయ్ కుమార్ పాల్గొన్నారు.



# సేవయే మార్గం - మానవత్వమే లక్ష్యం ఉచిత అంతిమ యాత్ర రథ సేవ

### - మరణం లేని చోటు లేదు.. కానీ ఆ మరణంలోనూ పేదరికం అడ్డుకాకూడదని సంకల్పంతో మన ట్రస్ట్ అడుగులు వేస్తోంది...

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 22, పినపాక ప్రతినిధి.**

ఈరోజు మణుగూరు విట్టల్ రావు నగర్ ప్రాంతానికి చెందిన సాధన లక్ష్మి 50 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించగా వారి అంత్యక్రియల నిమిత్తం మన ట్రస్ట్ ద్వారా ఉచిత అంతిమ యాత్ర రథం పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంతో కలిపి నేటి వరకు మొత్తం 319 మందికి గౌరవప్రదంగా అంతిమ యాత్ర నిర్వహించడానికి మన రథం సేవలను అందించినందుకు మాకు ఎంతో తృప్తిగా ఉంది. ఆపదలో ఉన్న పేదవారికి అండగా నిలిచే ఈ సేవా ప్రయాణం నిరంతరం కొనసాగుతుంది. అంతిమ యాత్రలో అండగా మీ శ్రీ దోసపాటి రంగారావు ఛారిటబుల్ ట్రస్ట్. **ఇట్లు,శ్రీ దోసపాటి రంగారావు ఛారిటబుల్ ట్రస్ట్,మణుగూరు.**



# ప్రధాని మోడీపై ఖర్గే అనుచిత వ్యాఖ్యలు

## ఖమ్మంలో భగ్గుమన్న బీజేపీ శ్రేణులు. మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం..

## బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్. రాజకీయం గౌరవప్రదంగా ఉండాలి.

## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరిక.

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 22.**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలు జిల్లాలో రాజకీయ దుమారాన్ని రేపాయి. ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బుధవారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు దిశానిర్దేశంలో, స్థానిక 1 టౌన్ అధ్యక్షులు నరేష్ గాడిల అధ్యక్షతన నగరంలోని ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద బీజేపీ శ్రేణులు ధర్నాకు దిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, మల్లికార్జున ఖర్గేకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ, ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రధానిపై నోటిదురుసుగా ప్రవర్తించడం కాంగ్రెస్ సంస్కృతికి నిదర్శనమని ఈ సందర్భంగా నాయకులు మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, మల్లికార్జున ఖర్గే తన స్థాయిని మర్చిపోయి తెలివి తక్కువ ప్రేలాపనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రధానిపై ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు వంటిదని ఆయన విమర్శించారు. రాజకీయం అనేది ఎప్పుడూ గౌరవప్రదంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలకు దిగడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ప్రధాని మోడీపై దేశ ప్రజలు చూపిస్తున్న అపరిమితమైన అభిమానాన్ని చూసి తట్టుకోలేక, ఆ అక్కసుతోనే కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఖర్గే తన వ్యాఖ్యలకు గాను వెంటనే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఖమ్మం జిల్లా శాఖ తరపున డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెంకట్ గొంగుర, రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు నిరంతరం మోడీపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచిన ప్రధానిని అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించడమేనని వారు పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్తా, రవి రాథోడ్ మాట్లాడుతూ, ఇటువంటి వ్యాఖ్యల ద్వారా కాంగ్రెస్ తన రాజకీయ పతనాన్ని కొనితెచ్చుకుంటోందని ఎద్దేవా చేశారు. దళిత మోర్చా నాయకులు కోటమర్తి సుదర్శన్, రేగన్ ప్రతాప్ బండ్ల మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల




అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రధానిపై విమర్శలు చేయడం ఖర్గే అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద జరిగిన ఈ నిరసనలో జిల్లా నాయకులు బోయినపల్లి సురేష్, మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్, మార్తి ప్రసాద్, బోయినపల్లి శేఖర్ తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. పొట్టిమూతి జనార్దన్, పిల్లలమర్రి వెంకట్, డీకొండ శ్యామ్, మేడ సంపత్, అనగాని రామారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతలు తమ భాషను అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అర్బన్ అధ్యక్షులు వాకదాని రామకృష్ణ నేతృత్వంలో పట్టణ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. నిరసన కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు పాలేపు రాము, పొట్టిమూతి వాణి, తుమ్మ ఇందు, ఊరుకొండ ఖాదర్ కూడా ప్రసంగించారు. వీరు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు మోడీ నాయకత్వం పట్ల ప్రజలు ఎంతో విశ్వాసంతో ఉన్నారని, దానిని దెబ్బతీయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. రుద్రగాని మాధవ్, బాజోజు కుమార్ తదితరులు కూడా పాల్గొని మల్లికార్జున ఖర్గే తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు తమ నోటిదురుసును ప్రదర్శించడం మానుకోవాలని, లేనిపక్షంలో బీజేపీ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తారని నాయకులు స్పష్టం చేశారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్సీపీఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ కార్యకర్తల సమావేశం ఘన విజయం

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 22:**

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంగా ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించబడింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో మండల అధ్యక్షులు సయ్యద్ కామ్రుద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వైసీ మరియు ఆంధ్రప్రదేశ్ & ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి మండల అధ్యక్షులు, అసెంబ్లీ ఇన్‌చార్జ్‌లు, జిల్లా అధ్యక్షులు ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి పార్టీ తరపున ప్రజలకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుట్టబంతి హరిబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఈదుల రవి, పాలేరు అసెంబ్లీ ఇన్‌చార్జి బానోతు శీను నాయక్, మచ్చ గిరి, కొట్టే కృష్ణ, వైరా అసెంబ్లీ నాయకులు కుదురుపాక నిర్మల, కొడెం సీతాకుమారి, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి పలగాని శ్రీనివాస్ గౌడ్, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి ఈసం నాగలక్ష్మి, సూరే సీతారాములు, కిన్నెర రామకృష్ణ, ధరావత్ బాలాజీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఊకే వెంకన్న, పినపాక అసెంబ్లీ ఇన్‌చార్జి కారం చంద్రయ్య, అశ్వరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కుంజ నాగేంద్రబాబు, స్వయం వెంకటేశ్వర్లు, వీర్రాజు, రాష్ట్ర కమిటీ నుండి రాజులపాటి ఐలయ్య, పొనక రామదాసు తదితరులు పాల్గొన్నారు. **తెలంగాణ రాష్ట్ర మీడియా సెల్ ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్ వై సి**



# ఆర్టీసీ సమ్మె ప్రభావం ఖమ్మంలో తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్ల నియామకం

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్22**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది సమ్మె ప్రారంభమైన నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో బస్సు సేవలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దీంతో రోజువారీ ప్రయాణాలు చేసే ప్రయాణికులు గణనీయమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం డిపో అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. బస్సు సేవలను కొనసాగించేందుకు రోజువారీ ప్రాతిపదికన తాత్కాలికంగా డ్రైవర్లు, టికెట్ పరిశీలకులను నియమించేందుకు నిర్ణయం తీసుకున్నారు. టికెట్ పరిశీలకుడిగా పనిచేయాలనుకునే అభ్యర్థులు పదో తరగతి అసలు ఉత్తీర్ణత ధృవపత్రంతో ఖమ్మం డిపోను సంప్రదించాల్సి ఉంటుంది. అలాగే, కనీసం 18 నెలల అనుభవం కలిగిన భారీవాహన అనుమతి పత్రం ఉన్న వారు తమ అసలు డ్రైవింగ్ అనుమతి పత్రంతో ఖమ్మం డిపోలో నమోదు చేసుకుని రోజువారీ డ్రైవర్‌గా పనిచేసే అవకాశం పొందవచ్చు.రోజువారీ వేతనంగా టికెట్ పరిశీలకులకు రూ.800, డ్రైవర్లకు రూ.1000 చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు వెంటనే ఖమ్మం డిపోను సంప్రదించాలని సూచించారు. ఈ విషయాన్ని ఖమ్మం డిపో నిర్వాహకుడు మేడా శివప్రసాద్ తెలిపారు. సమ్మె పరిస్థితుల్లోనూ బస్సు సేవలను కొనసాగిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు తక్కువ చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# సిపిఐ కార్యాలయం నందు ఘనంగా మహో పాధ్యాయుడు రష్యా విప్లవ కారుడు కామ్రేడ్ లెనిన్ 156వ జయంతి వేడుకలు

## - సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి,అనంతనేని సురేష్

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 22, పినపాక ప్రతినిధి.**

:అశ్వాపురం మండలం అశ్వాపురం సిపిఐ కార్యాలయం నందు, రష్యా విప్లవకారుడు కామ్రేడ్ లెనిన్ 156వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అంతనేని సురేష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతూ ఉండగా సామ్రాజ్యవాదాన్ని పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా, పతన దశగా, ఒక మట్టి కాళ్ళ మహా రాక్షసిగా లెనిన్ విశ్లేషించారు. మొదటి ప్రపంచ యుద్ధానికి వ్యతిరేకంగా రష్యా ప్రజలను నిలిపి , 1917 అక్టోబరు విప్లవంతో (నవంబర్ 7) జారు చక్రవర్తుల నిరంకుశ పాలనను ఓడించి సామ్రాజ్యవాదాన్ని సంపూర్ణంగా కూలద్రోసే పోరాట బావుటాను యావత్తు ప్రపంచం ముందు లెనిన్ ఆవిష్కరించాడు. ఇప్పుడు పెట్టుబడికి కూడా యుద్ధాన్ని అదుపులో పెట్టడం అసాధ్యమైంది, (మయకోవస్కి) అదనపు విలువ కన్నపు దొంగల్ని కన్నంలోనే కార్ల్ మార్క్స్ పట్టుకుంటే జాతీయ విముక్తి పోరాటాలే, ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాలలోని సామ్రాజ్యవాద పీడిత దేశాల ప్రజలు విప్లవించడం ద్వారానే యుద్ధాలకి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రపంచ శాంతి ఏర్పడుతుందని మనకు చెప్పిన వాడు లెనిన్ ప్రసిద్ధ కవి మయకోవస్కి మాటల్లో చెప్పాలంటే “లెనిన్ బ్రతుకు జనం కొరకు లెనిన్ నేడు లేడూ చూడు జనంలో ఉన్నాడు,భారతదేశాన్ని తమ ప్రత్యక్ష వలసగా మార్చుకుని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఆర్థిక రాజకీయ దోపిడీ అణిచివేతలకు పాల్పడినప్పుడు, అత్యంత సహజంగా భారత జాతీయ నాయకులు సోవియట్ విప్లవం వైపు దాని ఆదర్శాల వైపు చూశారు. ప్రపంచమంతా భూఖండమంతా ఆయనకేసి చూస్తోంది. ప్రతి చోట నుంచీ చైనా నుంచీ, ఇండియా నుంచీ, అమెరికా నుంచీ జీవనాడులు ఆయన్ను పెనవేసుకుని ఉన్నాయి. ఆయన ఆత్మ శాశ్వతంగా అందరికీ చెశీదుతుంది. ప్రపంచ బ్రిటిష్ సామ్రాజ్యవాదులు లెనిన్ పై దుష్ప్రచారం చేస్తుండటాన్ని ఖండిస్తూ బాలగంగాధర తిలక్ తన ‘కేసరి‘పత్రికలో 1918 జనవరి లోనే రష్యా నాయకుడు లెనిన్ అనే సంపాదకీయంలో లెనిన్ ను శాంతికాముకునిగా కీర్తించాడు. అగ్ర రాజ్యాలు తమ స్వార్థ ప్రయోజనాలకై యుద్ధాలను రెచ్చగొడుతూ ఉంటే లెనిన్ వాటిని వ్యతిరేకించాడని అభినందించాడు. అంతేకాక “పేద రైతాంగానికి భూమిని పంచిపెట్టటానికి సంకల్పించడం,



పేదలను ఉద్ధరించే గొప్ప విప్లవాత్మక చర్యగా తిలక్ పేర్కొన్నాడు. ఈయనే కాక వివిధ సందర్భాలలో లాలాజపతిరాయ్, గాంధీ, సుభాష్ చంద్రబోస్ తదితరులు తమ తమ పద్ధతులలో లెనిన్ ను శ్లాఘిశీచారు. సావర్కారు బ్రిటిష్ వాళ్లకు లొంగిపోవటానికి ముందు లండన్ లో ఉండగా లెనిన్ ను ఇండియా హౌస్ లో కలిశాడు. ఉత్తర ప్రదేశ్ లో మధుర ప్రాంతానికి చెందిన రాజా మహేంద్ర ప్రతాప్, బర్కతుల్లా, ఒబేదుల్లా సింధిలనే జాతీయ వీరులతో కలిసి మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 1915లో ఆఫ్ఘనిస్తాన్ లో భారత ప్రవాస ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, 1919 లో మాస్కో వెళ్లి స్వయంగా లెనిన్ ను కలిశారు. 1920లో శౌకత్ ఉస్మాని, ఎం.ఎన్ రాయ్ తదితరులు రష్యా వెళ్ళినప్పుడు లెనిన్ స్వయంగా వారిని స్వాగతించాడు. భగత్ సింగ్, సోవియటు విజయాలను శ్లాఘిస్తూ సందేశం పంపిన సంగతి మనకు బాగా తెలుసు. ఆ విధంగా లెనిన్ స్ఫూర్తితో మొత్తంగా ఆసియా ప్రజలకు ప్రత్యేకించి భారత జాతీయ నాయకత్వానికి విడదీయరాని బంధం ఉంది అని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కనపల్లి నాగేంద్రబాబు, సిపిఐ మండల నాయకులు, నారాయణ, రామ్మూర్తి, రఘు, రాము, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించిన గోపగోని సారయ్య గౌడ్

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మరణించిన కుటుంబాలను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరామర్శించారు. బాధిత కుటుంబాలను కలిసి వారి దుఃఖంలో భాగస్వామ్యమై సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఇలాంటి క్లిష్ట సమయంలో గ్రామ ప్రజలంతా ఒకరికి ఒకరు అండగా నిలవాలని సూచించారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయంపై కూడా వివరాలు తెలుసుకుని అవసరమైన సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. వారు కూడా బాధిత కుటుంబాలకు పరామర్శలు తెలుపుతూ, అవసరమైన సహాయం అందించేందుకు ముందుకు రావాలని తెలిపారు.గ్రామాల్లో జరిగిన ఈ పరామర్శ కార్యక్రమం స్థానికంగా చర్చనీయాంశమైంది. బాధిత కుటుంబాలకు మానసిక ధైర్యం ఇచ్చేలా నాయకులు ముందుకు రావడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.





# ఇంద్రన్నకు నివాళులు అర్పించిన శ్రావణ్ కుమార్ గౌడ్

**శంషాబాద్. ఏప్రిల్ 22. నేషనలిస్ట్ వాయిస్.**

అందరూ ఇంద్రన్న అనే ఆప్యాయంగా పిలుచుకునే స్వర్గీయ ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కక్కులూరి శ్రావణ్ కుమార్ గౌడ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇంద్రారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా పాలమాకుల గ్రామంలోని ఆయన విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి మాజీ ఎంపీపీలు ఏనుగు మురళీధర్ రెడ్డి . చెక్కల ఎల్లయ్య ముదిరాజ్. పాలమాకుల మాజీ సర్పంచ్ రవి నాయక్. మాజీ ఉపసర్పంచ్ గుడాల కృష్ణ గౌడ్. శ్రీనివాస్ రెడ్డి. వై. నరేందర్ గౌడ్. పలువురు పార్టీ నాయకులు ఇంద్రారెడ్డి అభిమానులతో కలిసి ఆయన నివాళులు అర్పించారు. ఇంద్రారెడ్డి భౌతికంగా తమకు దూరమై 26 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికే ఆయన మన మధ్యనే ఉన్నట్లు అనిపిస్తుందని శ్రవణ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఏందిరా నా సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అనేకమంది సామాన్యులను కార్యకర్తలను ఆయన నాయకులు తీర్చిదిద్దారని కొనియాడారు . సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఇంద్రారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని శ్రావణ్ కుమార్ తెలిపారు.



# ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం

## పెద్ద తూప్రా తండాలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ ముడవత్ బిక్యా నాయక్

**శంషాబాద్. ఏప్రిల్ 22. నేషనలిస్ట్ వాయిస్ .**

వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామంలో చల్లని మంచినీటితో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పెద్ద తూప్రా తండ గ్రామ సర్పంచ్ మూడవత్ బిక్యా నాయక్ తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కొబ్బరికాయ కొట్టి. రిబ్బన్ కట్ చేసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిక్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండలు అతి తీవ్రంగా ఉన్నాయని ఎండ వేడిమికి ప్రజలు తట్టుకోలేని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. తమ గ్రామంలో ప్రజలకు చల్లని మంచినీటిని తాగించడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామం తోపాటు ప్రధాన రహదారుల వెంబడి చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉన్నదని సూచించారు. పూర్వకాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం కోసం ఎండ వేడిమిని తట్టుకోవడం కోసం పాదచారులకు ఉపయోగపడే విధంగా అశోక చక్రవర్తి రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటించి బావులు త్రవ్వించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకపోయినా ప్రజలకు తాగునీటి కోసం ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేతావత్ గోవిందు. కేదావత్ సాలి. వడ్యా రాము . మౌనిక భాస్కర్. ఎం రవి. కేతావత్ రమేష్.వి.శైలజ. ముడవత్ బుజ్జి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలి

## - ఈ - కేవైసీని ఎత్తివేయాలి - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

### జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

**నేషనలిస్ట్ వాయిస్ మోట కొండూరు మండలం ఎప్రిల్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూర్ మండలం ఆరెగూడెం.ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పనికి కార్మికులను దూరం చేసే ఈ కేవైసీని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి వారు సూచించినారు.బుధవారం మోటకొండూర్ మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో పనిస్తున్న కూలీలకు రోజు కూలీ ఎంతనో కూడా తెలియని అయోమయ పరిస్థితులలో ఉన్నారని, రోజు కూలీ ఎంతనో తెలియజేసే పే స్లిప్పులు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా వారం వారం కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలను అడిగినప్పుడు 150 నుంచి 200 రూపాయలు ఇస్తున్నారని చెప్తున్నారని మరి ప్రభుత్వం నిర్ణయించిన 307 రూపాయలన్నా ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు.మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ – కేవైసీ వల్ల చాలామంది కూలీలు ఉపాధికి దూరమవుతున్నారనీ వెంటనే ఉపాధి హామీ ఈ– కేవైసీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశంలో మౌలిక వసతులను కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా కూలీలకు అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కల్లుగీత కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు మాట్లాడుతూ, మోటకొండూరు మండలం సాగునీరు వసతి లేక వ్యవసాయం లేక చాలామంది వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకడం లేదని ప్రభుత్వము కనీసం ఉపాధి హామీలో 200 రోజుల పని దినాలు కల్పించి అందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం భూమిలేని



పేదలకు 12 వేల రూపాయలు ఇస్తానన్న హామీని కూడా అమలు చేయాలని కోరారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి–జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొల్లూరు ఆంజనేయులు,టెక్నికల్ అసిస్టెంట్ ఏ.మంగ,మేట హరిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం కొల్లూరి శ్రీహరి, సుధాకర్,రమేష్,నాగరాజ్, గాదుల శ్రీను,సత్యలక్ష్మి, జ్యోతి,అశ్విని,గణేష్ పద్మ, రజిని,సరిత,దివ్య,మల్లేష్ జహంగీర్,మల్లయ్య, నరసింహులు,బాల నరసింహ,మానస,లక్ష్మి, అఖిల,భాగ్యలక్ష్మి బాలమణి, లింగమ్మ,మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు

## - ఆర్టీసీ డిపో ముందు ధర్నా, నిరసన

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 22, పినపాక ప్రతినిధి.**

మణుగూరు : ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బుధవారం మణుగూరు ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు చేస్తున్న ఆందోళనలో సిపిఐ పాల్గొని మద్దతు ప్రకటించి, నిరసన ధర్నా నిర్వహించారు ఆర్టీసీ కార్మికులు చేస్తున్నటువంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయాలని ,ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీ నెరవేర్చాలని,ఆర్టీసీ రంగా సంస్థను కార్మికులను ప్రభుత్వం లోవిలీనం చేస్తామన్న హామీ అమలు చేయాలని, ఆర్టీసీ కార్మికులకు పని భద్రత కల్పించాలని, ఆర్టీసీ కార్మికుల రెండు సవరణ ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, ఆర్టీసీ పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయాలని, తదితర అనేక డిమాండ్ సాధన కోసం ౯ఛ రాష్ట్రవ్యాప్తంగ జరుగుతున్నటువంటి ఈ ఆందోళన న్యాయబద్ధమైనదని,కావున వెంటనే పరిష్కారం కోసం కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు మురళి ,పవన్, సాయి ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, సిపిఐ మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్,సీనియర్ నాయకులు మంగి వీరయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వేల్పుల నరేష్, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, అధ్యక్షులు రాయల బిక్షం కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు తోట రమేష్ కనితి సత్యనారాయణ, యనమల సుధాకర్ , మరియు ఆర్టీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.




# ఇందిరన్న అండతోనే ఇంతటి వాడినయ్యా

## డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్

**శంషాబాద్. ఏప్రిల్ 22. నేషనలిస్ట్ వాయిస్.**


దివంగత నేత ఇంద్రారెడ్డి అందించిన ప్రోత్సాహం ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయ నాయకుడిగా ఎదిగానని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అన్నారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనను ఇంద్రారెడ్డి రాజకీయంగా ప్రోత్సహించి సహకార సంఘం డైరెక్టర్ స్థాయి నుండి మార్క్ ఫేడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ స్థాయి వరకు తీసుకెళ్లానని అన్నారు . గ్రామస్థాయిలో సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు ఇంద్రారెడ్డి అందించిన సహకారం అనితర సాధ్యమని పేర్కొన్నారు. తాను జీవించినంత కాలం ఇంద్రారెడ్డి కుటుంబానికి కృతజ్ఞుడనై ఉంటానని చెక్కల ఎల్లయ్య తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. శంషాబాద్ మాజీ ఎంపీపీ ఏనుగు మురళీధర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ శ్రవణ్ కుమార్ గౌడ్. మాజీ సర్పంచులు చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్. రవీందర్ నాయక్. పార్టీ నాయకులు మంచర్ల మోహన్ రావు. చక్రధర్ రెడ్డి. కొనమోల శ్రీనివాస్. కొలను ప్రదీప్ రెడ్డి. మడపతి పరమేశ్వరి నరేందర్. రాళ్ల బండి ప్రసాద్ గౌడ్. జొన్నాద రాఘవేందర్. షేగు అశోక్ కుమార్. శ్రీనివాస్ రెడ్డి. శివశంకర్. గుడాల కృష్ణ గౌడ్. నరేందర్ గౌడ్. మహేందర్ ముదిరాజ్ తదితరులతో కలిసి ఇంద్రారెడ్డికి నివాళులు అర్పించారు. అనంతరం కౌకుంట్లలోని ఇంద్రారెడ్డి సమాధి వద్ద నుంచి నివాళులర్పించారు



# శంషాబాద్ లో ఇంద్రారెడ్డికి ఘనంగా నివాళులర్పించిన పార్టీ నాయకులు అభిమానులు కార్తీక్ రెడ్డి

**శంషాబాద్. ఏప్రిల్ 22. నేషనలిస్ట్ వాయిస్ .**

నిరంతరం ప్రజలకు సేవ చేయాలనే ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తానని రాజేంద్ర నగర్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. ఆయన 26వ వర్ధంతి సందర్భంగా బుధవారం శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ 119 డివిజన్ ప్రెసిడెంట్ కోణమొల్ల శ్రీనివాస్ 118 డివిజన్ ప్రెసిడెంట్ కోలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇంద్రన్నకు శ్రద్ధాంజలి ఘటించారు. ఇంద్రారెడ్డి హయాంలో సామాన్య కార్యకర్తలుగా ఉన్న అనేక మందిని ఉద్దండులైన నాయకులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవ చేస్తూ నూతన తరాన్ని రాజకీయ నాయకత్వం వైపు అడుగులు వేయిస్తానని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళీధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రాజేందర్. బూర్కుంట సతీష్, దేవరంపల్లి బుచ్చిరెడ్డి, పరమేశ్వరి నరేందర్. జయసింహ, బైరమోని మల్లేష్ ముదిరాజ్, మంచర్ల శ్రీనివాస్, మంచర్ల మోహన్ రావ్, పరందాములు, జీవీపీ సాగర్ , మురళి గౌడ్, సత్తయ్య యాదవ్, చరణ్, కార్తీక్, రాజశేఖర్ గౌడ్, గూడెపు అశోక్, రమేష్ రాథోడ్, రాచమల్ల రమేష్, పెట్రోల్ సాయి , పవన్ గౌడ్. అర్జున్, బాత్కు మహేష్ , మొహమ్మద్, హరి తుడుం ,పార్టీ కార్య కర్తలు అభిమానులు, అధిక సంఖ్యలో తరలివచ్చి ఇంద్రారెడ్డికి ఘన నివాళులు అర్పించారు.



# పిఆర్సి ప్రకటించకపోతే ఉద్యమిస్తాము

## పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**నేషనలిస్ట్ వాయిస్ బ్యూరో కోరుట్ల న్యూస్ (ఏప్రిల్ 22):**

ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 లోపు పిఆర్సి ప్రకటించకపోతే ఉద్యమిస్తామని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐలాపూర్ లో బత్తుల రాజేశ్వర్ స్కూల్ అసిస్టెంట్ (గణితం) ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు పెండింగ్ బిల్స్ దాదాపు 13 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అదేవిధంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని వారు కోరారు అనంతరం బత్తుల రాజేశ్వర్ సేవలను కొనియాడారు అనంతరం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి గ్రామ సర్పంచ్ రామకృష్ణ మండల విద్యాధికారి నరేషం పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు అబ్దుల్ వాజిద్ సర్తాజ్ అహ్మద్, వెంకటేష్ ధరందీప్ పాటిల్ , తిరుపతి, అడ్లగట్ట శ్రీనివాస్, అనుజ, నరేందర్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు



# లెనిన్ 157వ జయంతి, సిపిఐఎంఎల్ 57వ వ్యవస్థాపక దినోత్సవం

## ఘనంగా కామ్రేడ్ లేనిన్ చారు మజుందార్ చిత్రపటాలకు నివాళి

**జనగామ జిల్లా, ఏప్రిల్22(నేషనలిస్ట్ వాయిస్):**

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ సోషలిస్టు వవ్యస్థ నిర్మాత, మార్క్సిస్టు మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ 157 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు నల్ల నరసింహులు విగ్రహం వద్ద లెనిన్ కు భారత విప్లవోద్యమ నిర్మాత సిపిఐ ఎంఎల్ లిబరేషన్ సృష్టికర్త కామ్రేడ్ చారు మజుందార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి కళింగరాజు అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో శ్రామిక వర్గాల రాజ్యాధికారం కోసం లెనిన్ నాయకత్వంలో 1917 నుండి 1991 వరకు రష్యాలో అప్రతిహత సోషలిస్టు వ్యవస్థను నిర్మించి సోషలిస్టు వ్యవస్థ ఫలితాలు ప్రజలకు అందించి దాని నాయకత్వం ప్రపంచంలో అనేక విప్లవాలకు నాంది పలికిందని అన్నారు. భారతదేశంలో నయా రివిజనిజాన్ని వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీలలో ఉన్న అన్య వర్గ ధోరణులను ఎదిరించి బెంగాల్ కేంద్రంగా నక్సల్బరీ జిల్లాలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఏర్పాటు చేసి భూ స్వామ్య, దోపిడీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా సాయుధ విప్లవ పోరాటాన్ని నిర్మించిన చారు మజుంధార్ వర్గ చైతన్యం అత్యంత విలువలతో కూడుకున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మహంకాళి శ్రీనివాస్. మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, నాయకులు గ్యార రాజు, కార్తీక్, తుర్పాటి సారయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# దుద్దేపూడి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 22**

సత్తుపల్లి మండల పరిధిలోని దుద్దేపూడి గ్రామంలో సత్తుపల్లి లైన్స్ క్లబ్, లయన్స్ ఐ హాస్పిటల్ , వైరా ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి. రవిచంద్ర 200 మంది కంటి పరీక్షలు నిర్వహించి, 30 మందికి కంటి ఆపరేషన్స్ గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు లైన్స్ కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలను అభినందించారు. లయన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ ఐ హాస్పిటల్ నిర్వాకులు లయన్ డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, డాక్టర్ రవిచంద్ర,కంటి ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ గొగడ రవి, సెక్రటరీ లయన్ యం.ఎస్.ఎన్. వి. రమణ, లయన్ ట్రెజరీ చల్లగుండ్ల అప్పారావు, సర్పంచ్ శ్రీమతి మొరంపూడి అనసూర్య, ఉప సర్పంచ్ మోరంపూడి శ్రీధర్ , లైన్స్ క్లబ్ సభ్యులు, వృద్ధులు, గ్రామ ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.




# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**

మండల పరిధిలోని కున్సీ శ్రీ బనద యల్లమ్మ దేవాలయం దగ్గర ఐకేపీ ద్వారా వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మార్వో శ్రీనివాస్ ,సర్పంచ్ మ్యాకలి సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని బయట వ్యాపారస్తులతో అమ్ముకొని నష్ట పోవొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బ రమేష్ ,ఎపిఎం బస్వారాజ్, అభిలాష్,పంచాయతీ సెక్రటరీ స్వామినాథ్, జీపీఓ గీతబాయి ,వివోఎలు పద్మమ్మ, లక్ష్మి, లింగప్ప,పూజారి శరణప్ప,పూజారి శివు ,అఖిల పక్షం నాయకులు నల్లె నర్సప్ప, సర్ఫరాజ్, పల్లె సురేష్, మ్యాకలి మహాద్వే, బన్నప్ప సౌకరి, శరణప్ప గౌడ, డి మహాదేవప్ప, నల్లె సాయిబన్న, ఇడిగి రవి, బిలర్ సకిరప్ప,రాము తదితరులు పాల్గొన్నారు.




మొదటిపేజీ తరువాయి

# దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా

**హైదరాబాద్,ఏప్రిల్ 22(నేషనలిస్ట్ వాయిస్):**

ఎంఓయూలు కుదుర్చుకున్న కంపెనీలకు వివిధ ప్రాంతాల్లో కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.కంపెనీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పలు కంపెనీలతో జరిగిన ఎంఓయూ లు, పురోగతిపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి చర్చించారు.వివిధ రంగాలలో పెట్టుబడులకు సంబంధించి ఇప్పటి వరకు గ్రౌండ్ అయిన కంపెనీలు, పెండింగ్ వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫ్యూచర్ సిటీతో పాటు వివిధ ప్రాంతాల్లో సంస్థలకు ప్రాధాన్యతల వారీగా కేటాయించాల్సిన భూ వివరాలను సీఎంకు తెలిపారు. డేటా సెంటర్లకు అవసరమైన నీటిని ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సిఎం అన్నారు. పేరున్న బ్రాండ్ సంస్థలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.

# కోటి రూపాయలకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ




### ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**నేషనలిస్ట్ వాయిస్ కోరుట్ల న్యూస్ (ఏప్రిల్ 22):**

కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్ లో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు పాల్గొన్నారు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు నియోజకవర్గంలో ఇంత భారీ మొత్తంలో ఒక్కరోజులోనే కోటి రూపాయలకు పైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే బుధవారం పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకు నిదర్శనం అన్నారు ఒక్క రోజులోనే ఒక కోటి 5 లక్షల 46 వేల రూపాయల విలువగల 315 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహానిధి ద్వారా లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నిస్సహాలకు సహాయం అందజేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు స్వాతంత్ర్య వచ్చిన తర్వాత పేదల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే పార్టీ ఏదైనా ఉందా అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు ప్రస్తుత రాష్ట ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు మాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు స్వాతంత్రం వచ్చిన తర్వాత 60 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ 75 వేల కోట్లు అప్పు చేస్తే పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాడు మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనన్నారు వారు చేసిన అప్పులకు నెలకు 6 వేల కోట్ల రూపాయలు అప్పు కడుతున్నామన్నారు ఓ పక్క ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ హయాంలో శ్రీరాంసాగర్ నాగార్జునసాగర్ పోచంపాడు ఎల్లంపల్లి వంటి అనేక ప్రాజెక్టులను నిర్మిస్తే గడిచిన 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది అది కూడా నాణ్యత లోపంతో నేడు కుంగిపోయి కూలిపోయే పరిస్థితిలో ఉందన్నారు బిఆర్ఎస్ నేతలు కేవలం డబ్బులు సంపాదించడం ఆస్తులు సంపాదించుకోవడం కోసమే పాలన చేశారే తప్ప ప్రజల అభివృద్ధి సంక్షేమం పట్ల ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు పై క్లిక్ షిప్ వచ్చిందని బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారని అందులో ఏమాత్రం నిజం లేదన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 5 గ్యారంటీలను అమలు చేశామని మరో గ్యారంటీని కూడా త్వరలోనే అమలు చేస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో నియోజకవర్గం ఓ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందన్నారు తెలంగాణ మిగతా రాష్ట్రాలకు రోల్ మోడల్ అన్నారు ఇచ్చిన మాట తప్పని కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ లలో 5 గ్యారంటీ లను ఇప్పటికే అమలు చేసిందని మరో గ్యారంటీ కూడా త్వరలో అమలు చేస్తామన్నారు అలాగే 200 కోట్ల రూపాయలతో ప్రతి నియోజకవర్గాని ఒక రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని తెలిపారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఒకే రోజు ఇంత పెద్ద మొత్తంలో ఒక కోటి 5లక్షల 46 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడంతో పేద మధ్యతరగతి వారికి చేదోడు వాదోడుగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిలుస్తోందని అన్నారు ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 1600 మందికి 6 కోట్ల 50 లక్షలు పైచిలుకు పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స కోసం ఖర్చు అయిన డబ్బులను అందజేయడమే ముఖ్యమంత్రి సహాయనిధి ముఖ్య ఉద్దేశం అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంత పెద్ద మొత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు తో కలిసి రాజకీయ అరంగేట్రం చేసిన ప్రతి ఒక్కరూ కూడా ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అందజేస్తుందని గత అసెంబ్లీ ఎన్నికల ఇచ్చిన హామీలని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బాండ్ పేపర్ రాసి ఇచ్చి 10 సంవత్సరాలు పదవిని అనుభవించారే తప్ప బ్రిడ్జి నిర్మాణం చేయకుండా కాలయాపన చేశారని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇట్టి విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క వెంటనే బ్రిడ్జి నిర్మాణం కోసం విధులు మంజూరు చేయడం జరిగిందని టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలోనబ్రిడ్జి నిర్మాణం చేపడతామన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల ఎల్లవేళలా అండగా ఉంటూ అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ ఉల్ ఆహాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు పలువురు కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసిన హైడ్రా

### శంషాబాద్ లో 200 కోట్ల రూపాయల విలువైన అటవీశాఖ భూమిని కాపాడిన హైడ్రాధికారులు. బడా బాబుల అండతో చెలరేగిన కబ్జాదారులపై ఉక్కు పాదం మోపిన హైడ్రా . హైడ్రా చర్యలపై సర్వత్ర హర్షం. సంతోషం వ్యక్తం చేసిన టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్.

**శంషాబాద్. ఏప్రిల్ 22. నేషనలిస్ట్ వాయిస్.**

అటవీ శాఖ భూమిని గత రెండు నెలలుగా చెరపట్టి అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ లేఅవుట్ తయారుచేసిన అక్రమార్కులపై హైడ్రా ఉక్కు పాదం మోపింది. టిఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు పలువురు అందజేసిన ఫిర్యాదులకు స్పందించిన హైడ్రాధికారులు బుధవారం తెల్లవారుజామున భారీ పోలీసు బందోబస్తు తో వచ్చి అటవీ శాఖ భూమి చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను ఆ స్థలంలో నిర్మించిన కట్టడాలను పూర్తిగా తొలగించారు. హైడ్రా చేపట్టిన ఈ ఆపరేషన్ ద్వారా 200 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాదారుల చెర నుండి విముక్తి పొందిందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోనమోల శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. శంషాబాద్ పట్టణంలోని ఎయిర్ పోర్టు కాలనీ పక్కన 626 బై 2 సర్వే నంబర్ లో ఉన్న అటవీశాఖ భూమి తమదేనంటూ కొందరు బడా బాబులు కబ్జాకు స్కెచ్ వేశారు. ఆ భూమి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడంతోపాటు భూమిని చదును చేసి ప్లాట్లుగా విభజించడానికి లేఅవుట్ తయారు చేశారు. కబ్జాకు స్కెచ్ వేసిన ముఠావెనక బడా బాబుల హస్తం ఉండడంతో దాదాపు గత రెండు మూడు నెలలుగా అక్కడ యదేచ్ఛగా పనులు సాగుతున్నాయి. పలు రాజకీయ పార్టీ నాయకులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించిన దాఖలాలు కనిపించలేదు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివాదాస్పద భూమి వద్ద ఒకరోజు ఆందోళన కూడా చేపట్టారు. ఎట్టకేలకు దీనిపై స్పందించిన హైడ్రాధికారులు బుధవారం తెల్లవారుజామున వచ్చి ప్రహరీ గోడను పూర్తిగా కూల్చివేయడంతో పాటు ప్రభుత్వ స్థలంగా గుర్తిస్తూ ఫెన్సింగ్ వేశారు. అత్యంత విలువైన ఈ ప్రభుత్వ భూమిని కాపాడినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







# అన్నదాతకు అండగా బిఆర్ఎస్

### ఈనెల 24న ఖమ్మం లో రైతు మహాధర్నా

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 22**



రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి మొక్కజొన్న పంటలను తక్షణం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ, రైతాంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈనెల 24వ తేదీన ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై, వరి మరియు మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాశులతో రోజుల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న ప్రభుత్వం నుంచి స్పందన లేదని మొక్కజొన్న ధాన్యం కొనుగోలు లో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతాంగం సమస్యల పట్ల ప్రభుత్వ అలసత్వవైఖరి ని ఎండగట్టడమే ఈ మహాధర్నా ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం, మొక్కజొన్న పంటలు అమ్ముకోలేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడం, మద్దతు ధర కల్పించడంలో విఫలం చెందడం వల్ల రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారనీ ఆయన విమర్శించారు. రైతుల కష్టార్జితానికి సరైన ప్రతిఫలం అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. మహా ధర్నా 24వ తేదీ శు క్రవారం ఉదయం 9 గంటల నుంచి 1:00 వరకు జరుగుతుందని, ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి రైతులు పెద్ద ఎత్తున పాల్గొంటారని, ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు మరియు రైతు నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి పుష్పగుచ్ఛం అందజేత

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 22**

కాళేశ్వరం బహుళ దశ సాగునీటి పథకానికి సంబంధించి జస్టిస్ పీ.సీ.ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై హైకోర్టు వెలువరించిన తీర్పు పట్ల హర్షం ప్రకటిస్తూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు పుష్పగుచ్ఛం అందజేసి మిఠాయి తినిపించారు.హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బుధవారం సాయంత్రం కేటీఆర్ ని రవిచంద్ర కలిశారు.అలాగే, ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యేలు కే.పీ.వివేకానంద,కాలేరు వెంకటేష్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎంపీ మాలోతు కవిత, నాయకులు అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి,చిరుమళ్ల రాకేష్,గెల్లు శ్రీనివాస్ యాదవ్,కోతి కిశోర్ గౌడ్,తుంగబాలు,బోయిండ్ల విద్యాసాగర్, డాక్టర్ కురవ విజయ్ కుమార్ తదితరులకు మిఠాయిలు పంచి హైకోర్టు తీర్పు పట్ల తన సంతోషాన్ని పంచుకున్నారు.



# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**వెల్గటూర్ ఏప్రిల్22 (నేషనలిస్ట్ వాయిస్)**


బుగ్గరం మండలంలోని యశ్వంతరావుపేట ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు రఘునందన్ ఆధ్వర్యంలో 5 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక డ్రెస్ కోడ్ తో అన్లైన్ ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, సిఆర్ పి పురుషోత్తం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలి

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

వచ్చే విద్యా సంవత్సరానికి ముందే హాస్టళ్లు, గురుకులాల్లో చేపట్టిన మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్ఫేర్ వీక్ సందర్భంగా సుల్తానాబాద్‌లోని ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన బుధవారం పరిశీలించారు. పాఠశాలలో డోర్లు, కిటికీల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాలను తక్షణమే సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన బడ్జెట్ విడుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని సూచించారు.అన్ని మరమ్మత్తు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కిచెన్ పరిశుభ్రతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమాచార్యతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మృతి చెందిన ఏజెంట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**హుజురాబాద్ ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కుసుమ శ్రీనివాస్ కుటుంబానికి ఎల్ఐసి ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జమ్మికుంటకు చెందిన కుసుమ శ్రీనివాస్ ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఈ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహారెడ్డి, డైరెక్టర్ కొండ తిరుపతి, సంఘ సభ్యులు వడ్డే రమేష్, నాగవెల్లి శ్రీనివాస్, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.



# పరామర్శ

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

ఇటీవల మరణించిన గీట్ల రాజిరెడ్డి కుటుంబాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాల్వశ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్, పెగడపల్లి సర్పంచ్ ఆరెల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సొన్నయిటెంకం శివరామకృష్ణ కలిసి మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా నాయకులు గీట్ల రాజిరెడ్డి సేవలను గుర్తుచేసుకుని ఆయన మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు స్థానికులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే ధ్యేయం

**కోటి 20 లక్షల రూపాయల నిధులతో**

**అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**గొల్లమాడ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి నిర్మల్...**

నియోజకవర్గం లోని గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు. బుధవారం నర్సాపూర్ మండలంలోని తిమ్మాపూర్, కుంటాల మండలంలోని గొల్లమాడ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గొల్లమడ గ్రామంలో 90 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనం, గోడౌన్, మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా గొల్లమాడ గ్రామంలో 24 లక్షల రూపాయల నిధులతో చెరువు మరమత్తు పనులు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. విద్యా వైద్యం సాగునీరు అందించడమే లక్ష్యంగా తాను ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నానని, 28 ప్యాకేజీ పై పలుమార్లు అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ ప్యాకేజీ పూర్తయితే కుంటాల నర్సాపూర్ మండలాలకు 13వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.. తన శాసన సభ్యునిగా ఎన్నికైనప్పటినుంచి శాసనసభలో సమస్యలపై పలుమార్లు మాట్లాడడం జరిగిందని, అధికార పార్టీలో లేకున్నా అందరి సహకారంతో ప్రతి ఏట నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. గత పది సంవత్సరాల కాలంలో లేని విధంగా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి 25 కోట్ల నిధులు, ముధోల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 220 కోట్ల రూపాయల నిధులు ఒకేసారి



మంజూరు కావడం సంతోషకరమన్నారు. గతంలో లేని విధంగా తన హాయంలో అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం జరగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. గొల్లమడ చెరువు ప్రధాన కాలువ సిసి లైనింగ్ కు నిధులు మంజూరు చేయిస్తానని, అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు ఇస్తానని చెప్పారు. వ్యాపారుల దోపిడీని అరికట్టేందుకు రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు గతంలో లేని విధంగా మొత్తం ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దసరా వారిగా సబ్ సెంటర్లను పెంచనున్నట్లు చెప్పారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సర్కిల్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయాలి

**- కమిషనర్ వి.శ్యాం సుందర్ ను కోరిన సామాజిక కార్యకర్త మంగళపల్లి నాగరాజు**

**తొర్రూరు ఏప్రిల్ 22(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూరు పట్టణంలో ఉపాధి రీత్యా,నెల్లికుదురు మండలం లోని ప్రజలు తొర్రూరు దంతాలపల్లి మండల ప్రజలు మహబూబాబాద్ ఖమ్మం వరంగల్ సూర్యాపేట వెళ్ళు ప్రయాణికులు అధిక సంఖ్యలో ప్రజలు అంబేద్కర్ సెంటర్ వద్ద అధిక సంఖ్యలో ఉంటారు కావున అందులో భాగంగా ఈ వేసవికాలం లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటారు కావున అందులో భాగంగా ప్రయాణికుల సౌకర్యార్థం సామాన్య ప్రయాణికుల దాహం తీర్చడానికి తొర్రూరు పురపాలక సంఘము ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయాలనీ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చిన సామాజిక కార్యకర్త మంగళపల్లి నాగరాజు. అంబేద్కర్ సెంటర్లో కూడా త్వరలో చలివేంద్రం ఏర్పాటు చేస్తామని కమిషనర్ విశాల దృక్పథంతో మంగళపల్లి నాగరాజు కు హామీ ఇచ్చారనీ సామాజిక కార్యకర్తమంగళపల్లి నాగరాజు తెలిపారు.




# సుల్తానాబాద్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలలు సందర్శన

**- వచ్చే విద్యా సంవత్సరానికి ముందే హాస్టళ్లు గురుకులాలు మరమ్మత్తులు పూర్తి చేయాలి! - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సుల్తానాబాద్, ఏప్రిల్-22 నేషనలిస్ట్ వాయిస్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెల్ఫేర్ వీక్ సందర్భంగా హాస్టళ్లు, గురుకులాల్లో చేపట్టిన చిన్నపాటి మరమ్మత్తు పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం ఫీల్డ్ సందర్శనలో భాగంగా సుల్తానాబాద్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,డోర్లు, కిటికీల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాలను సాయంత్రం వరకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన బడ్జెట్ విడుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని మరమ్మత్తు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, కిచెన్ పరిసరాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని, ఆహారం నిల్వ విధానాన్ని తనిఖీ చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమాచార్య, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..



# ఊషన్నపల్లి పాఠశాలకు సామగ్రి వితరణ

## రూ.9 వేల విలువైన కుర్చీలు, గడియారాలు, అద్దాల అందజేత

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 22 ప్రతినిధి ప్రతినిధి:**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దాతలు ముందుకొచ్చి అవసరమైన సామగ్రిని అందజేశారు. కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కేతిపల్లి మహేందర్ రెడ్డి 8 ప్లాస్టిక్ కుర్చీలు, అదే గ్రామానికి చెందిన విశ్రాంత పీజిహెచ్ఎం నార్ల వెంకయ్య 4 గోడ గడియారాలు, ఉపాధ్యాయుడు కరుణాకర్ 6 అద్దాలను పంపించారు.ఈ సామగ్రిని గ్రామ సర్పంచి రేకుల జ్యోతి రఘు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. ఇటీవల నిర్మితమైన కొత్త పాఠశాల భవనాల్లో కుర్చీలు, గడియారాలు, అద్దాల అవసరం ఉండటంతో ప్రధానోపాధ్యాయుడు సహకారం కోరగా దాతలు వెంటనే స్పందించి రూ.9 వేల విలువైన సామగ్రిని అందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ గోడ గడియారాలు, అద్దాలు బోధనలో ఉపయోగపడే ముఖ్యమైన టిఎల్ఎం సాధనాలని తెలిపారు. గడియారాల ద్వారా పిల్లలకు సమయాన్ని తెలుసుకోవడం నేర్పించడంతో పాటు, అద్దాల ద్వారా మాట్లాడటం, అభినయం చేయడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. పిల్లల సౌకర్యం కోసం సహకరించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి రేకుల జ్యోతి రఘు, ముస్కు మధుకర్, ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, గోపిశెట్టి సుప్రియ, తల్లిదండ్రులు కొమ్ము నరేష్, ముస్కు సంపత్, కుమారస్వామి, మొత్కూరి మానస, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# కొమురం భీమ్ ఆదివాసి మహిళ ఇసుక క్వారీ సొసైటీ హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉన్నప్పటికీ కోర్టును ధిక్కరించి పనులు ప్రారంభించిన బినామీ కాంట్రాక్టర్ మధు

**- గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం దొర ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు ఎలకం రామకృష్ణ దొర ఆరోపణ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 22.**

చర్ల మండలం సుబ్బపేట పంచాయతీ బివిస్ రామయ్య నగర్ సంబంధించిన శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళ ఇసుక సొసైటీ లో గతంలో అనేక అక్రమాలు జరగాయని గత జిల్లా కలెక్టర్ కి మరియు డిసీఓ కి. టి జి ఎం డి సి పి ఓ. కి సొసైటీ సభ్యులు ఫిర్యాదు చేసి ఉన్నప్పటికీ అక్రమాలు చేసిన పదిమందిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై ప్రస్తుత కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసి బుధవారం నాడు టీజీఎండిసిపిఓ ఆఫీసుకు వెళ్లి సంఘ లెటర్ ప్యాడ్ మీద సంఘ నాయకులు ఫిర్యాదు చేస్తే మీది పనికిరాదు అనే నిర్లక్ష్య ధోరణితో సమాధానం చెబుతున్న టీజీఎండిసి పిఓ. షెడ్యూల్ ఏరియాలలో ఆదివాసి సంఘాలు పనిచేస్తున్నది అన్న విషయం కూడా తెలియకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందని. డబ్ల్యూ పి నెంబర్ 2713/2026. హైకోర్టులో కేసు పెండింగ్లో ఉన్నప్పటికీ కోర్టు దిక్కరణ తో ఇసుక డంపింగ్ చేస్తున్న గిరిజనేతర వ్యక్తి మధు పై ఏజెన్సీ చట్టాల ప్రకారంగా చర్యలు తీసుకోవాలని కోర్టు తీర్పు వచ్చేవరకు ఆ ర్యాప్తుపై ఎలాంటి పనులు చేయకుండా నిలుపుదల చేయాలని సంఘం నాయకులు పాయం సత్యనారాయణ ఎలకమ్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.




# బయట తిరిగేవారు ఎండ తీవ్రతతో, వడదెబ్బ తో ముప్పు

**- ఎండలు 40-46 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి.**

**- వడదెబ్బ తగిలిన వారు చల్లని పానీయాలు తాగకూడదు.**

**- ఉమ్మడి సూగూర్ గ్రామ మాజీ సర్పంచ్ కాటామోని రాజశేఖర్ గౌడ్.**

**పెబ్బేరు ఏప్రిల్22 నేషనలిస్ట్ వాయిస్**

పెబ్బేరు మండల పరిధిలోని ఉమ్మడి సూగూర్ గ్రామ మాజీ సర్పంచ్ కాటామోని రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు పెరుగు తున్నాయి. ఉష్ణోగ్రతలు ఇప్పటికే 35 నుండి 46 డిగ్రీలకు చేరుకున్నాయి, ఎండల భయంతో ప్రజలు బయట అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. దీని కారణంగా మంది ఇళ్లకే పరిమిత మయ్యారు. అయితే, ఇంట్లో ఉన్నప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు. గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండతో పాటు, వేడిగాలులు కూడా పెరిగాయి. దీని కారణంగా, గది ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇంటి లోపల ఉన్నవారు కూడా వడదెబ్బకు గురవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిపై వేడి గాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. అందుకే ఇంట్లో ఉన్నప్పుడు కూడా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఎండ కారణంగా గది ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. సాధారణంగా, గది ఉష్ణోగ్రతలు 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండాలి, కానీ ప్రస్తుతం, గది ఉష్ణోగ్రతలు 40 నుండి 46 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదవుతున్నాయి. దీని కారణంగా, గది వేడెక్కుతుంది మరియు ఆ ప్రభావం శరీరంపై కనిపిస్తుంది. శరీరాన్ని చల్లబరచడానికి, శరీరంలోని నీరు విడుదల అవుతుంది. దీనివల్ల డీహైడ్రేషన్ మరియు వడదెబ్బ వస్తుంది. బయటకు వెళ్ళినప్పుడు ఇండోర్ హీట్ స్ట్రోక్ ఎంత ప్రమాదకరమో వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇరుకైన గదులలో కిటికీలు మరియు తలుపులు మూసి ఉంచవద్దు. మీరు వాటిని మూసివేసి ఉంచితే ఉష్ణోగ్రత పెరుగుతుంది. కిటికీలు మరియు తలుపులు ఎల్లప్పుడూ తెరిచి ఉండాలి. వేడి గాలి. లోపలికి రాకుండా తడి కర్టెన్లు వేయాలి. గది ఉష్ణోగ్రత పెరిగితే, దానిని చల్లబరచడానికి ఫ్యాన్లు, ఏసీలు మరియు కూలర్లు ఆన్ చేయాలి. గది ఉష్ణోగ్రత 25 మరియు 30 డిగ్రీల మధ్య ఉండాలి, పిల్లలు, వృద్ధులు మరియు మహిళలు ముఖ్యంగా ఇండోర్ హీట్ స్ట్రోక్కు గురవుతారు. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. డీహైడ్రేషన్ ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తీసుకోకూడదని సూచించబడింది. తీవ్రమైన ఎండలో తీసుకోవలసిన జాగ్రత్తలు, గది ఉష్ణోగ్రత 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండేలా చూసుకోండి. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. రోజుకు కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కాటన్ దుస్తులు ధరించాలి. కిటికీలు మరియు తలుపులు తెరిచి ఉంచాలి. నేరుగా వేడి గాలి లోపలికి రాకుండా కర్టెన్లు కట్టాలి. అవసరమైతే, చల్లని గాలి కోసం తడి కర్టెన్లు, థర్మోకోల్ మరియు షీట్లను కిటికీలకు కట్టాలి. వృద్ధులు ఎక్కువగా మజ్జిగ మరియు నిమ్మరసం తీసుకోవాలి. వడదెబ్బకు గురైన పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు ఎక్కువగా పండ్ల రసాలు తీసుకోవాలి. వడదెబ్బకు కూల్ డ్రింక్స్ అస్సలు తాగవద్దు. వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. మీరు వడదెబ్బకు గురైతే, మీ శరీరాన్ని తడి గుడ్డతో తుడవండి. మీ ఇంటిని చల్లగా ఉంచండి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత 99 డిగ్రీల ఫారెన్హీట్ దాటితే, చెమట రూపంలో నీరు పోతుంది, దీనివల్ల



వ్యక్తి డీహైడ్రేషన్కు గురయ్యే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు, వడదెబ్బకు గురైన వ్యక్తి కోమాలోకి కూడా వెళ్ళవచ్చు. మీ ఇంటిని వీలైనంత చల్లగా ఉంచండి. ప్రతిరోజూ కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. డీహైడ్రేషన్తో బాధపడుతున్న వ్యక్తులు శీతల పానీయాలను తినకుండా ఉండాలి మరియు నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు మరియు ఓఆర్ఎస్ వంటి ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఈ సందర్భంగా ఉమ్మడి సూగూర్ గ్రామ మాజీ సర్పంచ్ కాటామోని రాజశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# బయ్యారం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఏప్రిల్ 22.**

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో ముస్తఫా నగర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారి పిల్లలకు అన్నప్రాసన,గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గులోతు శాంతి కిషన్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మురుకులు,గ్రుడ్లు, బాలామృతం,పండ్లు,పౌష్టికహారం సమతుల్య ఆహారం తీసుకోవడం వలన పిల్లలు,గర్భిణీ మహిళలు బాలింతలు,బాలికలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి,ఉప సర్పంచ్ ఉమ వార్డ్ మెంబర్ జానీ,ఐసిడిఎస్ కార్యకర్తలు విజయలలిత,ఉపేంద్ర, పద్మ,కమల, లలిత, స్వప్న,పిల్ల తల్లులు పాల్గొన్నారు.



# వెంకట్రాంపురంలో ఘనంగా న్యూ డెమోక్రసీ ఆవిర్భావ వేడుకలు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఏప్రిల్ 22.**

బయ్యారం మండలం వెంకట్రాంపురం పంచాయతీలో బుధవారం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఇదే సమయంలో ప్రపంచ విప్లవ నేత లెనిన్ 150వ జయంతిని కూడా విప్లవ స్ఫూర్తితో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్ ముందు బయ్యారం మండల పార్టీ నాయకులు రామచంద్ర మురళి జెండా ఆవిష్కరించగా సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మావో ఆలోచన విధానంతో సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు.దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా మార్గంలో బలమైన విప్లవోద్యమాలను నిర్మించడం ద్వారా మాత్రమే సమ సమాజ స్థాపన సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నందగిరి సత్యం,వల్లాల బిక్షం,తూముల నరసింహారావు,గుగులోతు శ్రీను, భూక్య నరేష్,కొండ సాయమ్మ,ఉప్పరపల్లి మల్లేశం,తాటి వీరభద్రం,సింగ్ విజయలక్ష్మి,రావుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## సగర భగీరథ జయంతి ఉత్సవాలు

## సగర భగీరథ ఉత్సవాలకు ఎమ్మెల్యే కూనమనేనికి ఆహ్వానం - 23 మహా అన్న ప్రసాద కార్యక్రమం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 22.**

కొత్తగూడెం సగర భగీరథ ఉత్సవాలు కొత్తగూడెం స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్లో రేపు అనగా 23 తారీకున సగర భగీరథ మహా అన్నదాన కార్యక్రమం కార్యదక్షత, కఠోరదీక్ష సడలని ఆత్మ విశ్వాసం, సాధించేదాకా చేసే అలుపెరుగని పోరాటం ఆ మహనీయునికి పెట్టని ఆభరణాలు. నాటి కృతయుగం నుండి నేటి కలియుగం వరకు కార్యసాధకుడిగా చరిత్ర పుటల్లో వాసికెక్కి, ఎందరికో ప్రతిరూపంగా నిలిచిన శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి యావత్తు సగర జాతికి కుల గురువు కావడం, ప్రతి ఏటా ఆ మహనీయుని జయంతిని ఘనంగా జరుపుకొని మనసారా స్మరించుకోవడం సగర వంశీయులుగా మన కర్తవ్యం. షట్ చక్రవర్తుల్లో ఒకరైన సగర చక్రవర్తి వంశానికి చెందిన మన సగర భగీరథుడు పూర్వీకుల (తాతల) పునర్జీవితానికై కఠోర యజ్ఞతపస్సును చేశారు. ఓ ముని శాపం కారణంగా గుట్టలుగా పడి ఉన్న మన పూర్వీకుల పార్థివదేహ భస్మీపతలం పై ఆ పరమ శివుడి జటాజూటం నుండి వెలువడే గంగను పారిస్తే శాప విముక్తి గావిస్తారని తెలిసి ఆ నీలకంఠుడి కోసం ఒంటి కాలుపై నిల్చొని కఠోర తపస్సు చేసి చివరికి పరమ శివుణ్ణి మెప్పించి దివి నుండి భువికి గంగమ్మను తీసుకువచ్చి 60 వేల మంది సగరులను విముక్తుల్ని చేసి కొత్త జీవితాన్ని అందించిన ధీరోదాత్తుడు సగర భగీరథ మహర్షి, సర్వ జీవులకు ప్రాణాధారమైన గంగమ్మను అందించిన మహర్షి జయంతి యావత్తు జాతి స్మరించుకునే విధంగా, అత్యంత ఘనంగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మన రాష్ట్ర సంఘం కృషి ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలలో మనం భాగస్వాములమై మన జాతి మరింత వెలుగులోకి రావడం కోసం కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ఇట్లు కొత్తగూడెం పట్టణ కమిటీ సభ్యులు



## కావేరి పరిశ్రమ వద్ద ఎమ్మార్వో పరిశీలన

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట ఏప్రిల్ 22**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో కావేరి ఐరన్ కంపెనీ వద్ద బుధవారం ఎమ్మార్వో మాలతి ఆర్ ఐ అంబారెడ్డి చెరువు వద్ద ఎఫ్ టి ఎల్ ల్యాండ్ ను , కంపెనీకి వెళ్లే రోడ్డు ఎఫ్ టి ఎల్ లో ఉన్నందున వెంటనే తొలగించాలని కంపెనీ యజమాన్యానికి తెలియజేశారు. మరియు బఫర్ జాయిన్ అందులో వేసిన కంపెనీ డస్ట్ వెంటనే తొలగించాలని గ్రామస్తులు ఆందోళన చెందారు. గత కొన్ని రోజుల క్రితం కూడా కంపెనీ యాజమాన్యానికి నోటీసు అందించామని అయినా అప్పటికి కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఎమ్మార్వో మాలతి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కంపెనీ వద్దకి చేరుకొని పరిశీలించారు. ఈ పరిష్కారాన్ని వెంటనే తొలగించాలని కంపెనీ యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో, మహమ్మద్ లియాకత్, వినయ్ కుమార్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## రామచంద్రపురం అంగన్వాడీలో అన్న ప్రసన,అక్షరాభ్యాసం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఏప్రిల్ 22.**

బయ్యారం మండలం రామచంద్ర పురం గ్రామపంచాయతిలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్షంలో భాగంగా అన్న ప్రసన,అక్షరాభ్యాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు సర్పంచ్ వనిత మంగీలాల్ తెలిపారు.పిల్లలకు పుట్టిన 6 నెలల తర్వాత అన్న ప్రసన, అదేవిధంగా 2 సంవత్సరముల 11 నెలల తర్వాత అక్షరాభ్యాసం చెయ్యాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు.పోషకాహార లోపాల్ని నివారించుట పిల్లల సంపూర్ణ ఆరోగ్య అభివృద్ధిలో భాగంగా పోషణ పక్షంలో భాగంగా కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి అంగన్వాడీ టీచర్లు జగదాంబ, మమత,సారమ్మ,సరిత,పార్వతి,అరుణ,కృష్ణకుమారి,ఆశ వర్కర్లు వార్డ్ మెంబర్లు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల స్ఫూర్తిదాయక గాథ

## విద్యార్థి విజయం ప్రధానోపాధ్యాయురాలి కృషి ఫలితం

**శంకరపట్నం ఏప్రిల్ 22 (నేషనలిస్ట్ వాయిస్ ) :**

ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారని, సరైన మార్గదర్శకత్వం ఉంటే వారు అద్భుతాలు సృష్టించగలరని మరోసారి నిరూపించిన స్ఫూర్తిదాయక ఘటన. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ ఉన్నత పాఠశాలలో వెలుగుచూసింది. విద్యార్థుల సంఖ్య తగ్గడం వంటి ప్రతికూల పరిస్థితుల మధ్య ప్రభుత్వ పాఠశాలల పునర్వైభవం కోసం కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలి నాయకత్వంలో ఈ విజయగాథ రూపుదిద్దుకుంది. మొలంగూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాసిన మోరె మనోహర్ చిన్నతనంలోనే బ్రెయిన్ ట్యూమర్‌కు గురయ్యాడు. సాధారణ నిరుపేద కుటుంబానికి చెందిన అతని తల్లిదండ్రులు, మీడియా, దాతలు, ప్రజాప్రతినిధుల సహకారంతో అతనికి చికిత్స అందించి ప్రాణాపాయం నుండి కాపాడగలిగారు. అయితే అనంతర పరిణామాల వల్ల మనోహర్ తరచూ ఒత్తిడి, డిప్రెషన్‌కు గురవుతూ ఉండేవాడు. ఈ పరిస్థితుల్లో వైద్య చికిత్సతో పాటు అతనికి చదువుపై ఉన్న ఆసక్తిని గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అతని విద్యాభ్యాసం నిరాటంకంగా కొనసాగేందుకు తోడ్పడ్డారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు వారి వ్యక్తిగత ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఈ దిశగా ఉపన్యాసం, వ్యాసరచన, క్విజ్, నృత్యం, ుజుణ-జుు టాక్స్ వంటి విభిన్న రంగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు, అవార్డులు అందుకున్నారు.ఇదే క్రమంలో తరగతి ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు దేశ్ముఖ్ మనోహర్‌లో టెక్నాలజీపై ఉన్న ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించారు. దాంతో మనోహర్ 'క్లిక్ బుక్' అనే చాట్‌బాట్ వెబ్‌సైట్‌ను రూపొందించాడు. ఇందులో ఇంగ్లీష్, గణితం, సామాజిక శాస్త్రాల పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలు, వాయిస్, వీడియో క్లిప్పింగ్స్‌తో కూడిన డిజిటల్ లైబ్రరీని అందుబాటులో ఉంచాడు. ఈ ఆవిష్కరణను ప్రధానోపాధ్యాయురాలు జిల్లా, రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, రాష్ట్ర విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ విద్యార్థి మరియు గైడ్ ఉపాధ్యాయుడిని ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ విజయగాథకు విస్తృత ప్రచారం లభించింది.పరీక్షల అనంతరం ఖాళీగా ఉండకుండా తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో



అభ్యాసం కొనసాగించాలని ప్రధానోపాధ్యాయురాలు సూచించడంతో మనోహర్ తన 'క్లిక్ బుక్'ను ఆధునీకీకరించి కొత్త వెర్షన్‌ను రూపొందించాడు. ూ× ఆధారిత ఫీచర్లు, మెరుగైన లైబ్రరీతో మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది పాఠశాలలో ప్రదర్శించాడు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు దేశ్ముఖ్ మాట్లాడుతూ, "విద్యార్థుల ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాలన్న ప్రధానోపాధ్యాయురాలి సూచనలతోనే మనోహర్‌ను ప్రోత్సహించగలిగాం. రాష్ట్ర స్థాయి గుర్తింపు రావడం ఆనందంగా ఉంది. ఇదే ఉత్సాహంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తాం" అని తెలిపారు.ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ మాట్లాడుతూ, "మా పాఠశాల విద్యార్థికి రాష్ట్ర స్థాయి గుర్తింపు రావడం గర్వకారణం. ఈ విజయానికి ఉపాధ్యాయులు, అధికారులు, దాతలు, ప్రజాప్రతినిధులు, మీడియా, విద్యాభిమానుల సహకారం ఎంతో కీలకం. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం సమకూర్చుతున్న సౌకర్యాలను తల్లిదండ్రులు గుర్తించి తమ పిల్లలను ఇక్కడే చేర్పించాలని కోరుతున్నాం" అని అన్నారు. గ్రామస్థులు, యువత, వివిధ సంఘాల నాయకులు అందించిన సహకారం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు.

# స్తంభించిన ఆర్టీసీ చక్రం డిపోల వద్ద తీవ్ర ఉద్రిక్తత

- డిపో ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కార్మిక సంఘాలు
- బస్సులను అడ్డుకున్న ఆందోళనకారులు.. పోలీసుల మోహరింపు
- వాగ్వివాదం..తోపులాటతో రణరంగమైన డిపో పరిసరాలు
- అక్రమ అరెస్టులతో సమ్మెను అణచివేయాలని చూడటం దుర్మార్గం
- ప్రజాస్వామ్యబద్ధంగా సాగుతున్న నిరసనపై పోలీసుల ప్రతాపం అన్యాయం
- అరెస్టులు చేసినా వెనకడుగు వేయం
- కార్మిక ఐక్యతతోనే ప్రభుత్వ మెడలు వంచి డిమాండ్లు సాధించుకుంటాం
- ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నేత కందుల భాస్కర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 22.**

కొత్తగూడెం అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ చక్రం స్తంభించిందని, కార్మికుల న్యాయపోరాటంతో కొత్తగూడెం డిపో వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్టీసీ ఉద్యోగ, కార్మిక సంఘాల పిలుపు మేరకు మంగళవారం అర్ధరాత్రి నుంచే సమ్మె ప్రారంభం కాగా బుధవారం తెల్లవారుజామున కొత్తగూడెం డిపోకు చేరుకున్న ఆర్టీసీ ఉద్యోగులు, సంఘాలు, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య భారీ వాగ్వివాదం, తోపులాట జరిగింది. పోలీసులు ఆందోళనకారులను బలవంతంగా అరెస్టు చేసి చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. ఎన్ని ఆంక్షలు విధించినా, అరెస్టులు చేసినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతతోనే విజయం సాధ్యమని, ప్రతి ఒక్కరూ సమ్మెకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ మొండి వైఖరి వల్లే ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన కార్యక్రమంలో సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, లక్ష్మీనారాయణ, షాహీమ్, కైసర్, షమీమ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యపై పెరుగుతున్న నమ్మకం


- తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్లు
- కార్పొరేట్ స్థాయి విద్య..
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి
- అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**వెల్గటూర్ ఏప్రిల్22 (నేషనలిస్ట్ వాయిస్)**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులతో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరిగిందని, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాల్లో రోజురోజుకీ ప్రవేశాల సంఖ్య పెరుగుతుందని రాష్ట్ర రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం,సాంకేతిక విద్యను అందించడానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో విద్యార్థులకు అందించే ఆహార విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని డైట్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు.అంతేకాకుండా కాస్మెటిక్ చార్జీలను పెంచి ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. చదువు ద్వారానే సమాజంలో మార్పులు వస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందని ఇందుకు ఆన్లైన్ ద్వారా వస్తున్న దరఖాస్తులే నిదర్శనమని మంత్రి తెలిపారు. సంక్షేమ హాస్టల్లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా తమ వంతుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి కోటిలింగాల దేవాలయ చైర్మన్ పూదరి రమేష్,వెల్గటూర్ ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ మెరుగు







నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,మాజీ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రావు,ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గంధ్ర ప్రతాఫ్ రావు, బందేల ఉదయ్ గౌడ్, ఎనగందుల నరేష్,రాపాక రాయకోటి ,గుమ్ముల వెంకటేష్,బుద్దె రవి, మార్కెట్ కమిటీ ఇన్చార్జి గొల్ల తిరుపతి, పోలోజు శ్రీనివాస్, మన్నె జితేందర్,జూపాక ప్రవీణ్, అధికారులు ఎమ్మార్వో, ఎంపీడీవో, ఆర్డీవో పాఠశాల ప్రిన్సిపల్ హారిక, ఏటీపీ రహీం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి కృషితో అదనంగా 5 వేల టన్నుల శనగల కొనుగోలు

**బీఆర్ఎస్ (టీఆర్ఎస్) నాయకుల విమర్శలపై తీవ్ర స్థాయి ధ్వజం**

**ప్రజాసేవలో ముందున్న మంత్రి జూపల్లిపై విమర్శలు చేస్తే సహించం**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు చంద్రశేఖర్ యాదవ్**

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల కేంద్రంలో బుధవారం చిన్నంబావి మండల అధ్యక్షులు బొల్లు చంద్రశేఖర్ యాదవ్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు బొల్లు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ వ్యవసాయ కొనుగోళ్లకు సంబంధించిన కీలక విషయాలతో పాటు, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రతిపక్ష నాయకులు చేస్తున్న విమర్శలకు తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. సమావేశంలోని శనగల కొనుగోలు చిన్నంబావి మండలంలో రైతులు సుమారు 3,288.33 ఎకరాలలో శనగ పంటను సాగు చేశారు. కొప్పునూరు సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 7,565 బస్తాల శనగలను కొనుగోలు చేయడం జరిగింది. మంత్రి జూపల్లి చొరవ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ప్రత్యేకంగా మాట్లాడి, అదనంగా మరో 5 వేల టన్నుల శనగలు కొనుగోలు చేయడానికి అనుమతులు తీసుకువచ్చారు. ఇందుకు రైతు పక్షాన మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. త్వరలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది. మండలంలో రైతులు 1,761.36 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేశారు. శనగల కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే, చిన్నంబావిలో మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించనున్నాము. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నాయకులకు బహిరంగ సవాల్ అభివృద్ధి, ప్రజా సేవనే తపస్సుగా భావిస్తూ దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నికార్సైన నాయకుడు మంత్రి జూపల్లి కృష్ణారావు. ఆయనపై టీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అడ్డగోలు విమర్శలను తీవ్రంగా



ఖండిస్తునము అని ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొల్లు చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. రాబోయే రోజుల్లో జూపల్లి నాయకత్వంలోనే విజయ బావుటా ఎగరేస్తాం. దమ్ముంటే మమ్మల్ని ఎదుర్కోవాలని టీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసురుతున్నాం. మంత్రి జూపల్లి కృష్ణారావు చిన్నంబావి మండలంలోని చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకే ప్రతిపక్ష నాయకులు విమర్శలకు ప్రేరేపిస్తున్నారు. మేము ప్రతిపక్ష నాయకుల విమర్శలకు తలొగ్గేదే లేదు మేము అభివృద్ధి వైపు ముందుకు వెళ్తామని సందర్భంగా మండల అధ్యక్షుడు బొల్లు చంద్రశేఖర్ యాదవ్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీను, పెద్ద దగడ గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ, మండల కార్యదర్శి కురుమయ్య, వాల్మీకి తాలూకు యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు అధ్యక్షుడు రాజకుమార్ నాయుడు, వెంకటేశ్వరరావు, బిచ్చన్న, అమ్మాయి పల్లి సర్పంచ్ కవితా ప్రభంజనం గౌడ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ విభీషణ్ యాదవ్, మరియు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 140వ మే డే వారోత్సవాలు జయప్రదం చేయండి!

**- ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ పిలుపు**

**సుల్తానాబాద్ ఏప్రిల్-22 నేషనలిస్ట్ వాయిస్**

నూట నలభై వ మేడే వారోత్సవాలు పెద్దపెల్లి జిల్లాలో విజయవంతం చేయాలని ఊరు ప్రతి పల్లెలో చికాగో అమరవీరులను స్మరిస్తూ వారి చిహ్నంగా ఎర్ర జెండాలు ఏర్పాటు చేసుకోవాలని, సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామంలో గ్రామసర్పంచ్ చిలుక స్రవంతి సతీష్ తో జెండా నిర్మాణ స్థల సేకరణ సందర్శించి మేడే ఘనంగా జరపాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. పనిగంటలు తగ్గించాలని పని భద్రత కల్పించాలని బానిసత్వం నుండి విముక్తి చేయాలని జరిగిన విరోచిత పోరాటంలో బ్రిటిష్ పోలీస్ మూకల తుపాకీ తూటాలకు నేలకొరిగిన కార్మికుల రక్తంలో ముంచి ఎత్తిన జెండా ఎర్రజెండా వారిని స్మరించుకోవడానికి మే ఒకటవ తేదీన అన్ని గ్రామాల్లో పట్టణాల్లో కంపెనీ కార్ఖానాల్లో లేబర్ అడ్డాలలో ఎర్ర జెండాలు ఎగిరేసి వారికి జోహార్లు అర్పించి వారిని స్మరించుకోవడం జరుగుతుందన్నారు.నేడు మతోన్మాద శక్తులు ఆనాటి త్యాగాల తో వచ్చిన హక్కులను కాలరాచివేయాలని నలభై నాలుగు లేబర్ కోడ్లను నాలుగు కోడ్లుగా కుదించి కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టివేయాలని చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయడానికి కార్మిక వర్గం వీరోచిత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పూసాల శ్రీనివాస్, రావుల లచ్చయ్య శంకరయ్య రవి అప్పల మల్లయ్య నేదురి చందు అప్పాల రాజ కొమురయ్య ఏదుల శంకరయ్య సుద్దాల మల్లేష్ మేకల రాజ కొమురయ్య అన్నారం సదయ్య తదితరులు పాల్గొన్నారు..



# ఎవరి వాటా ఎంత....?

**సరైన పత్రాలు లేకుండా ఏజెన్సీలో బహుళ అంతస్తులు కడుతున్న**

**పట్టించుకోని శ్రీనగర్ పంచాయతీ సెక్రెటరీ**

**ఏజెన్సీ లో 1/70 యాక్ట్ చట్టాలు కుని పట్టించుకోని ఎమ్మార్వో ఎంపీడీవో**

**అనుమతులు లేకుండా కట్టే బిల్డింగులను కూల్చివేయాలని ప్రజలు కలెక్టర్ ని కోరుతున్నారు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 22.**

లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీ లక్ష్మీదేవి పల్లి పరిసరాల్లోని గిరిజన ప్రాంతాలు ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారుతున్నాయి. గిరిజనుల హక్కులను రక్షించాల్సిన 1/70 చట్టం, ఐటిడిఏ నిబంధనలు ఇక్కడ కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. కళ్ళముందే భారీ బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నా, ఎమ్మార్వో ఆఫీస్ కి దగ్గరలో బహుళ అంతస్తులు కడుతున్న నిద్రమత్తు వీడని ఎమ్మార్వో అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక భారీ స్థాయిలో అవినీతి హస్తం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు భూములు కొనడం లేదా భారీ కట్టడాలు చేపట్టడంపై కఠినమైన నిషేధాలు ఉన్నాయి. కానీ, కొందరు బడా వ్యాపారస్తులు గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, బినామీ పేర్లతో భూములను ఆక్రమించి కోట్లాది రూపాయల విలువైన వాణిజ్య సముదాయాలను, అపార్ట్మెంట్లను నిర్మిస్తున్నారు. కేవలం పైస్థాయి ఒత్తిళ్లతోనే ఈ అక్రమ సామ్రాజ్యం విస్తరిస్తోంది. స్థానిక రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఐటిడిఏ అధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ఉల్లంఘనలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. అక్రమ కట్టడాలకు నోటీసులు ఇవ్వాల్సింది పోయి, వాటికి మౌలిక వసతులు కల్పించడంలో చూపిస్తున్న ఉత్సాహం వెనుక ఉన్న మతలబు ఏమిటని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. మరోవైపు, ఎన్నికల సమయంలో గిరిజన హక్కుల గురించి గొంతు చించుకునే ప్రజాప్రతినిధులు, ఈ అక్రమ నిర్మాణాల విషయంలో మౌనం వహించడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనంగా నిలుస్తోంది. వీరి అండదండలు లేనిదే ఇంతటి భారీ నిర్మాణాలు సాధ్యం కాదన్నది బహిరంగ రహస్యం. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ భవనాల వల్ల డ్రైనేజీ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. భవిష్యత్తులో వరదలు సంభవిస్తే ఈ ప్రాంతం జలమయం అయ్యే ప్రమాదం ఉంది. గిరిజనుల భూములను, వారి సంస్కృతిని కాపాడాల్సిన రాజ్యాంగ విహిత చట్టాలు ఇక్కడ తుంగలో తొక్కబడుతున్నాయి. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసి, లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీలో ఏజెన్సీ పరిధిలో గత ఐదేళ్లలో నిర్మించిన అన్ని బహుళ అంతస్తుల భవనాల అనుమతులను తనిఖీ చేయాలి. అక్రమంగా నిర్మించిన వాటిని తక్షణమే కూల్చివేయడమే కాకుండా, సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ వ్యాప్తంగా గిరిజన గర్జన తప్పదని గిరిజన సంఘాల నాయకులు పలు రాజకీయ పార్టీల నాయకులు హెచ్చరిస్తున్నారు



# లారీని ఢీకొని వ్యక్తి మృతి

**(దేవరుప్పులఏప్రిల్22నేషనలిస్ట్ వాయిస్ )**

దేవరుప్పుల: దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం ఎన్ ఎం ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా లారీని ఆపి ఉండడంవల్ల ముత్యం మహేష్ వెళ్లి లారీకి డి ఢీకొనడంతో చనిపోయాడు వివరాలుకు వెళితే ముత్యం మహేష్ తండ్రి సోమయ్య గ్రామం బ్రాహ్మణపల్లి గుండాల మండలం యాదాద్రి జిల్లా గ్రహౌస్ కానిస్టేబుల్ అమ్మమ్మ ఊరు తిరుమలగిరి నుండి నా సొంత ఊరుకు తిరిగి వెళ్లే సమయంలో ఈ సంఘటన జరిగిందని మృతుడి అన్న ముత్యం గోపాల్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు .



## జేఈఈ మెయిన్స్ లో జాతీయ స్థాయిలో మెరుపు

## 397 ర్యాంక్ సాధించిన నాగారం విద్యార్థి

**నెక్కొండ 22 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**



పల్లె నుంచి పట్టుదలతో ముందుకు సాగితే జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటుకోవచ్చని నాగారం గ్రామానికి చెందిన కూరపాటి హర్షవర్ధన్ నిరూపించాడు. జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో 99.87 శాతము సాధించి ఓబీసీ విభాగంలో దేశవ్యాప్తంగా 397వ ర్యాంక్ సాధించడం ద్వారా అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. సాధారణ కుటుంబ వాతావరణంలో పెరిగినా, లక్ష్యసాధనలో మాత్రం అసాధారణ పట్టుదల కనబరిచిన హర్షవర్ధన్ చిన్ననాటి నుంచే చదువుపై మక్కువ పెంచుకున్నాడు. క్రమశిక్షణ, నిరంతర శ్రమనే ఆయుధాలుగా చేసుకుని సంవత్సరాల పాటు కృషి చేసిన ఫలితమే ఈ విజయమని అతని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పోటీ పడిన ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో అగ్రశ్రేణి ఫలితం సాధించడం విశేషం. గ్రామీణ ప్రాంతం నుంచి ఇంతటి ర్యాంక్ సాధించడం యువతకు ప్రేరణగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. హర్షవర్ధన్ విజయంపై గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. బంధుమిత్రులు, పరిచయస్తులు అభినందనలు తెలియజేస్తూ అతని భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నారు. రాబోయే జేఈఈ అడ్వాన్స్డ్‌లోనూ ఇదే జోష్ కొనసాగించి ఐఐటీలో సీటు సాధించాలని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందుగుల కొనుగోలు కేంద్రంలో రైతుల నిలువు దోపిడీ


**క్వింటాకు 4 నుంచి 6 కిలోల అక్రమ కోత**

**పత్తాలేని తిప్పర్తి పీఏసీఎస్ అధికారులు**

**విలేకరుల ఎదుట రైతుల ఆవేదన**

**మాడుగులపల్లి ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్**

మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో తిప్పర్తి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారు. కేంద్రం ప్రారంభమైన నాటి నుంచి సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారు కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతుల వద్ద ఒక్కో క్వింటాకు ఏకంగా 4 నుంచి 6 కిలోల వరకు అక్రమంగా కోత విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోజుల తరబడి కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా పీఏసీఎస్ అధికారులు, సిబ్బంది ఎవరూ అటువైపు కన్నెత్తి చూడటం లేదని పత్రికా విలేకరుల ఎదుట రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కొనుగోలు కేంద్రంలో ఈ తరహా అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర దక్కకపోగా, ఇలా తూకాల్లో బహిరంగంగా మోసాలకు పాల్పడితే తాము అప్పుల పాలై రోడ్డున పడాల్సిందేనని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇందుగుల కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు విధులకు గైర్హాజరవుతున్న పీఏసీఎస్ సిబ్బందిపై, తూకాల్లో కోత విధించే వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతాంగం కోరుతోంది.



# నేటి బాలలే రేపటి పౌరులు!

**- సర్పంచ్ దీకొండ భూమేష్**

**సుల్తానాబాద్ ఏప్రిల్-22 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి.వార్షిక పరీక్షలు పూర్తి చేసుకొని పై తరగతులకు వెళుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ దీకొండ భూమేష్ పాల్గొని ఈ సందర్భంగా, మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని పౌరులను తీర్చిదిద్దే బాధ్యత మనందరిది అని ఇది కేవలం ఉపాధ్యాయుల బాధ్యతే అనుకుంటే పొరపాటు అని,అందుకు సమాజం సహకరించినప్పుడే మంచి పౌరులను ఉపాధ్యాయులు తయారు చేయగలరు అని,గ్రాడ్యుయేషన్ డే అంటే ఏదో యూనివర్సిటీల్లో విద్యను పూర్తి చేసుకున్న వాళ్లకు , అమెరికా తదితర విదేశాల్లో విద్యను పూర్తి చేసుకున్న పిల్లలకు తల్లిదండ్రులు జరిపే కార్యక్రమంగా మనం ఇంతకాలం చూశామన్నారు.పిల్లలకు ఇచ్చే స్ఫూర్తే మన పాఠశాల ఉపాధ్యాయులు మన చిన్నారులకు వైబహవోపేతంగా నిర్వహించడం గొప్ప విషయం అని, సెంటర్ ఫర్ స్క్వేర్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఇటీవలే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఒక సర్వే నిర్వహించింది అని అందులో పెద్దపల్లి జిల్లా ముందజలో ఉన్నది అని , అందులో మన పాఠశాల జిల్లాలో టాప్ ఐదు లోపు ఉండడం మనకు గర్వకారణం అందుకు ఉపాధ్యాయులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్న ఇదే స్ఫూర్తి రాబోవు విద్యా సంవత్సరం లో కొనసాగించాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రజని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో గర్రెపల్లి కాంప్లెక్స్ హెచ్ ఎం కవిత, గ్రామ ఉప సర్పంచ్ దాసరి మదుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్, వి తిరుపతి రెడ్డి , ఎన్ శ్రీలత , వెంకట స్వామి, తిరుపతి రావు, అంగన్ వాడి ఉపాధ్యాయులు డి శ్రీలత , ఎ మాదవి , ప్రి ప్రయిమరి పాఠశాల ఉపాధ్యాయురాలు కె అనూష , పేరెంట్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



# చర్లపాలెంలో వడ్ల కొనుగోలు కేంద్రం, చలివేంద్రం ప్రారంభం

**ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి**

**తొర్రూరు : ఏప్రిల్ 22(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం, చలివేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. రైతులకు మద్దతుగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన ధరలు అందేలా కొనుగోలు కేంద్రాలుఉపయోగపడతాయని తెలిపారు. వేసవి దృష్ట్యా ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడంఅభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి నాగిరెడ్డి, ఉప సర్పంచ్ జీనుగా రవీందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు బిరెల్లి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు హనుమాన్ల నరేందర్ రెడ్డి, చిట్టిమల్ల మహేష్, గజ్జి దర్గయ్య, హనుమాన్ల యాకోబు రెడ్డి, మల్లయ్య, సోమ సత్తయ్య చారి, మాజీ ఉపసర్పంచ్ ధర్మారపు శ్రీను హాజరయ్యారు. వార్డ్ సభ్యులు గజ్జి యాకన్న, పులిగుజా యాకన్న, ప్రకాష్, సింగారపు యాకయ్య, కాలుసాని సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**హుజూరాబాద్ ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

హుజూరాబాద్ పట్టణంలోని అల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ వేడుకలో కిండర్ గార్టెన్ పూర్తి చేసుకున్న చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో మెరుస్తూ, తమ విద్యా ప్రయాణంలోని తొలి మైలురాయిని ఉత్సాహంగా జరుపుకున్నారు.

**లక్ష్యంతో చదవాలి: డాక్టర్ నరేందర్ రెడ్డి**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కష్టపడి చదివినప్పుడే విద్యార్థుల్లో సానుకూల మార్పు కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. మూడు సంవత్సరాల కిండర్ గార్టెన్ విద్యను పూర్తి చేసుకుని ఒకటవ తరగతిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, విద్యార్థులు మరింత పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

**మారిన విద్యా విధానానికి అనుగుణంగా ఎదగాలి: ఎంఈఓ శ్రీనివాస్**

గౌరవ అతిథిగా విచ్చేసిన హుజూరాబాద్ మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుగుణంగా నేటి విద్యా విధానం మారుతోందని, ఆ మార్పునకు అనుగుణంగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. పిల్లల విద్యా ప్రగతిలో తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు:**

ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు మరియు నాటికలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. అనంతరం విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను అందజేశారు. తమ పిల్లల ప్రతిభను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# వేసవికాలంలో త్రాగునీటి సౌకర్యాలపై అధికారుల పరిశీలన

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఏప్రిల్ 22.**


బయ్యారం మండలం మేజర్ గ్రామపంచాయతీలో గతంలో రూరల్ డెవలప్మెంట్ పథకం కింద మంచినీటి బావులను అధికారులు పాలక వర్గాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పైప్లైన్ ద్వారా ఏ కాలనీకి ఆ కాలనీకి మంచినీరు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకునేవారు.మిషన్ భగీరథ పథకం వచ్చిన తర్వాత మంచినీటి ట్యాంకులకు మిషన్ భగీరథ పైప్ లైన్స్ లింక్అప్ చేయడంతో అనివార్య కారణాలతో మిషన్ భగీరథ ఎక్కడో ఒక చోట పైప్ లైన్ రిపేర్లు రావడంతో,వేసవిలో స్థానిక ప్రజలకు నీటి ఎద్దడి వస్తున్నట్లు అధికారులు గమనించి,మంచినీటి బావుల ద్వారా నీరును సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకోవడానికి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ గుగులోత్ కిషన్ నాయక్ పైప్ లైన్ పనుల కోసం ఎస్సి కాలనీ లో వాటర్ ట్యాంక్ పరిశీలన చేశారు. దీనిపై తగు నివేదిక ఏర్పాటు చేసి దానికి ఎస్టిమేట్ చేసే విధంగా డబ్ల్యూ ఎస్ అధికారులకు నివేదికను ఇవ్వనుట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామపంచాయతీలో వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు తగు చర్యలు తీసుకొని ఉన్నట్లు సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరెడబ్ల్యూఎస్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.




# బయ్యారంలో రెండోదశ జనగణన శిక్షణ ప్రారంభం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ , ఏప్రిల్ 22.**

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16వ జనాభా గణన (2027) ప్రక్రియను మండలంలో ఎటువంటి లోపాలు లేకుండా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా రెండో దశ జనగణన చెసే అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ నాగరాజు బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం మే 10 నుండి జూన్ 9 వరకు మండలంలో జరుగుతుందని, ఎన్యూమరేటర్స్,సూపర్ వైజర్స్ మొత్తం 88 మెంబెర్స్ జనగణన పాల్గొంటారని,దీనికి సంబందించి మూడు రోజులు పాటు ఎంపిడిఓ కార్యాలయంలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో జనగణన డేటా సేకరణపై అధికారులు పూర్తి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.జనగణన ప్రక్రియ పకడ్బందిగా నిర్వహించాలని,డేటా సేకరణలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.అధికారులు,సిబ్బంది బాధ్యతయుతంగా పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సంబంధిత అధికారుల పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సైతం సిద్ధం

## గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 22.**

కొత్తగూడెం ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తామని గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. బుధవారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. కారుణ్య ఉద్యోగాలపై ఏసీబీ విచారణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సంస్థలో మెడికల్ వ్యాలిడెషన్ కోసం ఎదురు చూస్తున్న కార్మికులు అధికసంఖ్యలో ఉన్నారని పెండింగ్ లో ఉంచిన మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు రూ.50 వేల కోట్లను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటిని చెల్లించకుండా కావాలని సింగరేణి సంస్థను నష్టాల్లోకి తీసుకెళ్లి సింగరేణి సంస్థను సర్వనాశనం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం కలిసి , కొత్త గనులను ప్రారంభించకుండా సంస్థలో కార్మికులు అధికసంఖ్యలో ఉన్నారని మెడికల్ బోర్డు నిలిపివేశారని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. అదేవిధంగా క్రమం తప్పకుండా స్ట్రక్చర్ కమిటీను నిర్వహించి కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో




యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు కే. వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, వై.వి రావు, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సందబోయిన శ్రీనివాస్, గోపి, హుమాయూన్, నితిన్, గంగారం, మండల రాజేశ్వరరావు, లక్ష్మీనారాయణ, సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చింపాంజీ తోనే కోతుల బేడదకు పరిష్కారము

**నెక్కొండ 22 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

సాధారణంగా కోతుల బేడదను ఎదుర్కొనేందుకు ఉచ్చులు, బోనులు, అటవీశాఖ సహాయం వంటి మార్గాలను ఆశ్రయిస్తారు. కానీ నెక్కొండ గ్రామ పంచాయతీ మాత్రం సమస్యను వినూత్నంగా చూడటమే కాకుండా, ఆచరణలోకి దింపి అందరి దృష్టిని ఆకర్షించింది. పట్టణంలో కోతుల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఇళ్లపై దాడులు, ఆహార పదార్థాల నాశనం, ప్రజల్లో భయాందోళనలు రోజువారీ ఘటనలుగా మారాయి. ఈ నేపథ్యంలో సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ సరికొత్త ఆలోచనతో ముందుకొచ్చారు. కోతులను భయపెట్టేందుకు చింపాంజీ వేషధారణలను ఉపయోగించే విధానాన్ని ప్రవేశపెట్టారు. పంచాయతీ సిబ్బంది ఈ వేషాలు ధరించి కోతుల సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తిరుగుతూ వాటిని తరిమివేయడం ప్రారంభించారు. సహజంగా తమకంటే పెద్ద జంతువు ఉందన్న భావనతో కోతులు వెనక్కి తగ్గుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ వినూత్న ప్రయత్నం తక్షణ ఫలితాలను ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, వార్డు సభ్యులు మెరుగు విజయ్, జెండా రవి, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అటవీశాఖతో సమన్వయం చేసుకుంటూ మరిన్ని చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. సాధారణ సమస్యకు సృజనాత్మక పరిష్కారం చూపిన నెక్కొండ పంచాయతీ చర్యలు ఇతర గ్రామాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.



# రాజ్యం దిశగా కాంగ్రెస్ చర్యలు

## కటింగ్ లేకుండా వరి కొనుగోలు రైతులకు పూర్తి మద్దతు

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి ప్రతినిధి:**

రైతును రాజుగా చూడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. ఓదెల మండలంలోని గుండ్లపల్లి, కనగర్తి, మడక, పోత్కపల్లి, శానగొండ, బాయమ్మపల్లి, ఇందుర్తి, గుంపుల, గూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరి ధాన్యాన్ని కటింగ్ లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాల్లో సాగునీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులకు సాగునీరు సమృద్ధిగా అందించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంటలు పండేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాల్లో 40 కిలోల ధాన్యానికి 3 నుండి 10 కిలోల వరకు కటింగ్ చేసేవారని, ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని స్పష్టం చేశారు. రైతుల ధాన్యాన్ని నేరుగా మిల్లులకు పంపిస్తూ ఎటువంటి నష్టం లేకుండా కొనుగోలు జరుగుతోందని తెలిపారు. మక్కల కొనుగోలు విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పోత్కపల్లిలో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం నడుస్తోందని, ఓదెలలో కూడా త్వరలో సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు బోనస్ అందించడంలో కూడా ప్రభుత్వం ముందుందని, 2024-25 సంవత్సరంలో కోట్ల రూపాయలు, 2025-26 సంవత్సరంలో మరింత పెరిగిన బోనస్ రైతులకు అందిందని వివరించారు.రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.6000 చొప్పున సహాయం అందించామని, లక్షలాది రైతులకు రుణమాఫీ చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించామని తెలిపారు. మొక్కజొన్న పంట కొనుగోలు విషయంలో కూడా ప్రభుత్వం ముందడుగు వేసిందని అన్నారు.ప్రస్తుతం రైతులు ఎకరాకు 40 నుండి 60 బస్తాల వరకు దిగుబడి సాధిస్తున్నారని, సాగునీరు సమస్య పూర్తిగా పరిష్కరించామని పేర్కొన్నారు. 24 గంటల కరెంట్ విషయంలో వ్యతిరేక పార్టీలు చేస్తున్న ఆరోపణలు అసత్యమని, ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సింగిల్ విండో చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్లు, మార్కెట్ డైరెక్టర్లు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాలు మారిన ఎస్సి, ఎస్టి, బిసి లు మాత్రం వెనుకబాటు కు గురి అవుతూనే ఉన్నారు

## 2 శాతం ఉన్న దొరల వద్దే భూములు ఎక్కువగా ఉంది

**నెక్కొండ 22 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ ఈదునూరి యాకయ్య ఓ సమావేశములో మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక శాతం జనాభా ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీలు ఇప్పటికీ వెనకబాటు తనానికి గురి అవుతూనే ఉన్నారు. రాష్ట్రంలో అత్యధిక శాతం జనాభా ఉన్న కానీ, భూముల శాతం మాత్రం 2 శాతం ఉన్న ధనికుల దొరల భూస్వాముల వద్దే ఉంది. ఇదే కాదా వెనుకబాటు తనానికి నిదర్శనమని అన్నారు. 1978 లో అప్పటి ప్రభుత్వం దళితులకు పంచరాయి, పోరంబోకు భూములను ఇచ్చింది, కానీ ఆ భూములకు యాజమాన్య హక్కులు మాత్రం కల్పించలేదని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో జనాభా ఎంతో నిధులు నియామకాలు కూడా అంతే నిధులు ప్రభుత్వం కేటాయించవలసి ఉంటుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 3 సంవత్సరాలు అవుతున్నప్పటికీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అభయహస్తం రాజీవ్ యువశక్తి పథకం లాంటి పథకాలు నిరుద్యోగ ఎస్సి, ఎస్టి యువతీ యువకులకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచి ఇప్పటివరకు కూడా యువతీ యువకులకు నిరుద్యోగులకు ఎలాంటి ఒక్క పథకం కూడా ఏ ఒక్కరికి కూడా అందించలేదు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతులు, వర్దంతులు, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతులు, వర్దంతులు చేస్తున్నప్పటికీ వీరికి మాత్రం ఆ మహనీయుల పేరు మీద పెట్టిన పథకాలు మాత్రం గుర్తు రావడం లేదని వాటి ఊసే ఎత్తడం లేదని అన్నారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ లు గత కొన్ని వందల సంవత్సరముల నుండి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వివక్షతకు గురి అవుతూనే ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి పథకాలు అణగారిన నిరుద్యోగ యువతీ, యువకులకు అందించాలని డిమాండ్ చేసారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 12, 769 గ్రామాలలో దళితులకు స్మశాన వాటికలు ఏర్పాటు చేసి దళిత జాతి అభివృద్ధి కొరకు కృషి చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రాబోయే ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యమత్యంగా ఏర్పడి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ కందిక ఉమా వెంకన్న, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కొంగర సూర్యారావు, మండల నాయకులు కందిక రాజు తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ప్రారంభం

**శంకరపట్నం, ఏప్రిల్ 22 (నేషనలిస్ట్ వాయిస్):**

ఎండాకాలం తీవ్రత దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం శంకరపట్నం బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని కేశవపట్నం తహసీల్దార్ ఎమ్మార్వో సురేఖ, సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండే ఎండల నేపథ్యంలో బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు మరియు స్థానికులకు చల్లని తాగునీరు అందించి వారి దాహాన్ని తీర్చడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. వేసవి కాలంలో ఇటువంటి సేవలు ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు ద్వారా ప్రయాణికులకు ఉపశమనం లభిస్తోందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ కేశవపట్నం డ్రైవర్ యూనియన్ సభ్యులు సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, ఎమ్మార్వో సురేఖతో పాటు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# జనగామలో ఆర్టీసీ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన టీఆర్పీ నాయకులు

**అధికార మదంతో కార్మికుల పొట్ట కొడుతున్న రెడ్డి ప్రభుత్వం..**

**తన పతనానికి తానే గోరీ కట్టుకుంటోంది.**

**ఖజానా నింపే కార్మికుడికి కన్నీళ్లు మిగిల్చే ప్రభుత్వం..**

**ప్రజాస్వామ్యానికే ఒక మచ్చ..**

**ప్రజా సేవకులను బానిసలుగా చూసే పాలకులకు.. రాజ్యాధికార పార్టీ బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి.**

**కార్మికుల వెనుక టీఆర్పీ అండగా ఉంది, అడుగులో అడుగేసి పోరాడుతుంది.**

**-టీఆర్పీ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం**

**జనగామ జిల్లా, ఏప్రిల్ 22(నేషనలిస్ట్ వాయిస్ ):**

తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తన సంపూర్ణ మద్దతును ప్రకటించింది అని జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం తెలిపారు. బుధవారం జనగామ డిపో వద్ద కొనసాగుతున్న కార్మికుల నిరసనలో పార్టీ జిల్లా నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అదేవిధంగా జనగామ డిపో వద్ద జరిగిన సమ్మెలో జిల్లా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్మికులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి ప్రజలకు సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం దురదృష్టకరమని విమర్శించారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని, ఇందులో టీఆర్పీపార్టీ ఎప్పుడూ ముందుండి నడిపిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం మొండివైఖరి



వీడి, తక్షణమే కార్మికులతో చర్చలు జరపాలని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. హక్కుల కోసం పోరాడుతున్న ప్రతి కార్మికుడికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ ముదిరాజ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బబ్బులు మరియు యూత్ నియోజకవర్గ అధ్యక్షులు బోడా రమేష్, యూత్ మండల అధ్యక్షులు ముక్క విష్ణువర్ధన్, జలీల్ పాషా,అంజత్ పాషా, పాషా మరియు ఆర్టీసీ కార్మికులు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్‌కు హుజరాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఘన సన్మానం

**హుజరాబాద్ ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తూ, అమెరికాలోని ప్రతిష్టాత్మక లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్‌ను హుజరాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**సేవా పథంలో జగదీశ్వర్:**

ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి, రత్నం ఇతర వాకర్స్ మాట్లాడుతూ జగదీశ్వర్ చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు. ఆయన తన తల్లి జ్ఞాపకార్థం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, పరీక్ష ప్యాడ్ల పంపిణీ చేయడం, విద్యార్థులకు టాలెంట్ టెస్టుల నిర్వహించడం, వృద్ధులకు దుస్తులు, నిరుపేద వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సహాయం మరియు ఎండకాలంలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేయడం వంటి పనులను నిరంతరాయంగా చేస్తున్నారని గుర్తుచేశారు. అమెరికా యూనివర్సిటీ గత కొన్ని సంవత్సరాలుగా జగదీశ్వర్ చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి, లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ వారు సోషల్ వర్క్ విభాగంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రకటించడం హుజరాబాద్ ప్రాంతానికే గర్వకారణమని వాకర్స్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులకు ఆయన సేవకు తగిన ఫలితం దక్కిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది!
- రైతులు ఎవరు ఆ ధైర్య పడొద్దు!
- ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్ ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్**

రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శాస్త్రి నగర్, వ్యవసాయ మార్కెట్, కదంబపూర్, సుద్దాల, రేగడి మద్దికుంట గ్రామాలలో సింగిల్ విండోల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలో పదిహేను వందల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారని తెలిపారు. మండలంలో రైతుల మక్కలు అధికంగా పండించారని మక్కలు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసేందుకు వీలులేదని త్వరలోనే స్థలం చూసి కొనుగోలు కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేస్తామని అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో కొనుగోలు చేపడుతోందని సుల్తానాబాద్ మండలంలోని పదహారు కోట్ల పై చీలికు బోనస్ రైతులకు వచ్చిందని తెలిపారు. గత వర్షాకాలంలో ఎనిమిది కోట్ల డెబ్బై ఒకటి లక్షలు వచ్చాయని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కటింగ్ పేరుతో నిలువు దోపిడి చేశారని పదిహేను కిలోల నుండి ఇరవై కిలోల వరకు కట్ చేసిన సందర్భాలు ఉన్నాయాలని అలాంటివి ఏవి లేకుండా నేడు ఐదు పసళ్ళు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేశామని తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి పదిహేను శాతం మ్యాచర్ వచ్చేలా చూడాలని కోరారు. సంబంధిత జిల్లా కలెక్టర్ వ్యవసాయ సింగల్ విండో తదితర అధికారులు అందుబాటులో ఉన్నారని రైతులు ఎవరు ధైర్యపడవద్దని రైతులకు వడగళ్ల వానలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచులు కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు అలాగే రైతుల వివిధ రకాల ధాన్యానికి సంబంధిత రేట్లను సూచించే పట్టికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తామని ఆ బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాములు చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, మున్సిపల్ కౌన్సిలర్ లు, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్, చింతల రాజు,








గాదాసు మంజుల రవీందర్,సంఘం పర్సన్ ఇంచార్జ్ ఎన్ వెంకటేశ్వర్లు,సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్, సిబ్బంది ఆరేపల్లి రాజు, శ్యామ్ కుమార్ నాగరాజు, మాజీ ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం

## కాల్వ శ్రీరాంపూర్‌లో హిందూ సమ్మేళనం ఘనంగా

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 22 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని చిదానందగిరి స్వామి పిలుపునిచ్చారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందుత్వం మానవాళి శ్రేయస్సు కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని తెలిపారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. ప్రతి హిందువు తన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని ఆచరించాలని సూచించారు. కుటుంబ స్థాయి నుంచే మార్పు రావాలంటే మహిళలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. దేవాలయాలను శక్తివంతం చేయాలని, హిందువులు కులాల వారీగా విభజించబడటం తగదని, అందరూ ఐక్యంగా జీవించాలని పిలుపునిచ్చారు.ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన అవసరమని తెలిపారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా దేశభక్తులను తయారు చేస్తోందని వివరించారు. కొల్ల శ్రీదేవి మాట్లాడుతూ పంచపరివర్తన ద్వారా కుటుంబాల్లో మార్పులు తీసుకురావాలని అన్నారు. కుటుంబ విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ భావన, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. సమ్మేళనంలో పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, భజనలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రయాకరావు నాగరాజు, యాంసాని రాఘవులు, పులి కిషన్ రెడ్డి, భీమిని రవీందర్, జూపాక ఉమామహేశ్వర్, పెద్దిరెడ్డి వీరారెడ్డి, దంతనపల్లి చిన్నస్వామి, ముల్కోజు వెంకన్న, తోట శ్రీధర్, పిల్లలమర్రి రాములు, చిలువేరు సంపత్, శ్రీనివాస్, అచ్యుత్, రమేష్, వెంకటేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి ప్రజలు హాజరయ్యారు.




# వరంగల్ ఖమ్మం హై వే వెంబడి ఉన్న ఇటుక బట్టి ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

- గ్రామానికి సమీపంలో ఉన్న ఇటుక బట్టీలను తొలగించాలి
- తహసిల్దార్ జి.శ్రీనివాస్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

**తొర్రూర్ ఏప్రిల్ 22 (నేషనలిస్ట్ వాయిస్)**

గత కొంతకాలంగా తొర్రూరు మండలం లోని వెలికట్ట గ్రామ సమీపంలో అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని, ఈ బట్టీల పొగలు మూలంగా గ్రామీణ ప్రజలు శ్వాసకోశ సంబంధ వ్యాధులకు గురై లంగ్ ఇన్ఫెక్షన్లతో హాస్పిటల్ పాలై కొంతమంది మృత్యువాత పడ్డ ఘటనలు కూడా ఈ గ్రామంలో ఉన్నాయని తెలిపారు. బుధవారం వెలికట్ట గ్రామీణులు తొర్రూర్ తహశీల్దార్, గడీల శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు. అక్రమ ఇటుక బట్టీలు నిర్వహించడం మూలంగా ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పక్కన వాటి నుండి వెలుపడే పొగలకు వచ్చి పోయే వాహనాలకు గ్రామానికి వస్తున్న ప్రజలు కనిపించక అనేక ఘటనలకు గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకోల్లలుగా ఉన్నాయని, అదే కాకుండా గ్రామీణ ప్రజలు ఈ పొగలం మూలంగా లంగ్ ఇన్ఫెక్షన్స్ కు, గురై దావఖాన పాలు అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెలికట్ట గ్రామంలో ఉన్న అక్రమ ఇటుక బట్టీలను తొలగించి గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అధికారులను కోరారు.




# గురువుల సేవలు వెలకట్టలేనివి

- మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్
- ఘనంగా ప్రధానోపాధ్యాయుడుస్వామినాథ్ పదవీ విరమణ మహోత్సవం

**పెబ్బేరు ఏప్రిల్22 నేషనలిస్ట్ వాయిస్**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుల సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. బుధవారం పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామ పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయుడు స్వామినాథ్ ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. స్వామినాథ్ గారు తన సుదీర్ఘ సర్వీసులో ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. వృత్తి పట్ల నిబద్ధత, విద్యార్థుల పట్ల మమకారం ఉన్న ఇలాంటి ప్రధానోపాధ్యాయులు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది కేవలం విధి నిర్వహణ నుంచేనని, వారి అనుభవం సమాజానికి ఎల్లప్పుడూ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.అనంతరం, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ జమ్ములమ్మ మరియు తోటి ఉపాధ్యాయులు కలిసి స్వామినాథ్ ని శాలువాతో కప్పి, ఘనంగా సన్మానించారు.



# రోడ్డు వెడల్పులో ఇండ్లు ఇళ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలి

- బీసీ పొలిటికల్ జేసీ రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల యుగేందర్ గౌడ్ ఆదేశాలతో రోడ్డు బాధితులకు మద్దతు

**పెబ్బేరు ఏప్రిల్22 నేషనలిస్ట్ వాయిస్**

పెబ్బేరు పట్టణంలోని రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష నేటికీ మూడవ రోజుకు చేరుకుంది. బాధితులు రోజువారీగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నాడంతో వారికి రోజురోజుకు ప్రజల నుండి, వివిధ రాజకీయ పార్టీల నుండి మద్దతు పెరుగుతుంది. మూడవరోజు బిసి పొలిటికల్ జెసి రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్ నిరాహార దీక్ష చేస్తున్న రోడ్డు బాధితులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ప్రభుత్వ యంత్రాంగం స్పందించి బాధ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల పక్షాన బీసీ పొలిటికల్ జేఏసీ నిలబడుతుందని ఈ పోరాటానికైనా వెనకాడ బోదని స్పష్టం చేశారు. బీసీ పొలిటికల్ జెసి రాష్ట్ర అధ్యక్షులు రాచాల యుగంధర్ గౌడ్ ఆదేశాల మేరకు రోడ్డు బాధితులకు మద్దతు ప్రకటించినట్టు వివరించారు.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656